# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
గురువారం 12, అక్టోబర్ 2023 16 పేజీలు




## సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైంది

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



ఖమ్మం ,అక్టోబర్ 11, ప్రభాతవార్త ః
ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అదికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ అవగాహన నిర్వహించారు.

2వ పేజీలో...

2 లో..




# కారు.. జోరు

ఖమ్మం, ప్రభాతవార్త
ఎన్నికల నోటిఫికేషన్‌కు నెల రోజుల ముందే అభ్యర్థులను ప్రకటించిన అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలోనూ అదే జోరు కొనసాగిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పార్టీ అభ్యర్థులంతా ప్రచారంలో నిమగ్నమై ఉండగా సీఎం కేసీఆర్ బహిరంగ సభలతో కారు స్పీడు మరింత పెరగనుంది. ఉమ్మడి జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభలలో కేసీఆర్ పాల్గొననున్నారు. ఈమేరకు అధికారికంగా సీఎం టూర్ షెడ్యూల్‌ను కూడా పార్టీ ప్రకటించింది.

**ప్రచారంలో స్పీడు పెంచిన బీఆర్ఎస్**

**భారీ బహిరంగ సభలకు ఏర్పాట్లు**

**ఐదు నియోజకవర్గాల్లో పర్యటించనున్న సీఎం కేసీఆర్**

ఈ నెల 27న పాలేరులో ప్రారంభం కానున్న సీఎం బహిరంగ సభలు ఐదు నియోజకవర్గాల్లో జరుగనున్నాయి. 27న జరగనున్న పాలేరు నియోజకవర్గ స్థాయి సభను కూసుమంచిలో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవంబర్ 1న మధ్యాహ్నం 2గంటలకు సత్తుపల్లి నియోజకవర్గం సభలో పాల్గొననున్న కేసీఆర్ అదే రోజు ఇల్లందు సభలో కూడా పాల్గొంటారు. తిరిగి నవంబర్ 5న కొత్తగూడెం, ఖమ్మం సభల్లో కేసీఆర్ పాల్గొన నుండగా పార్టీ నేతలు ఇప్పటి నుండే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

2లో...

# డిసెంబర్ 27న.. సింగరేణి ఎన్నికలు




కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థలో డిసెంబర్ 27వ తేదీన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే సింగరేణిలో ఎన్నికలను సార్వత్రిక ఎన్నికల తర్వాతే నిర్వహించాలని యాజమాన్యం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సింగరేణి ఎన్నికలు నిర్వహించలేమని, సార్వత్రిక ఎన్నికల తర్వాతనే నిర్వహిస్తామని 11 కార్మిక సంఘాల అభిప్రాయాలు, జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు రాసిన లేఖలతో యాజమాన్యం కోర్టును ఆశ్రయించింది. దీంతో ఈ నెల 28వ తేదీన జరగాల్సి న ఎన్నికలను వాయిదా వేస్తూ డిసెంబర్ 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. నవంబర్ 30వ తేదీ వరకు యాజమాన్యం ఓటర్ల జాబితాను అందజేయాలని ఆదేశించింది.

# రూ.19.5 లక్షల విలువ గల 78కిలోల గంజాయి పట్టివేత



2వ పేజీలో...

## టికెట్ల వేటలో.. కాంగ్రెస్ నాయకులు

**ఖరారు కాని సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి**

**టికెట్టు కోసం ఢిల్లీలో తిష్టవేసిన ఆశా వాహులు**

సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ చైతన్యవంతమైన సత్తుపల్లి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ నియోజకవర్గం

## పది రూపాయల కోసం.. ప్రాణం తీసుకున్న బాలుడు

చంద్రుగొండ, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:
ఆరవ తరగతి చదువుతున్న ఓ పసిబాలుడు నోట్‌బుక్ కోసం పది రూపాయలు ఇవ్వాలని తల్లిని అడుగగా లేవు నాన్న సాయంత్రం ఇస్తాను అన్నందుకు పట్టుమని పదేళ్లు కూడా నిండని పసి బాలుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది.



2వ పేజీలో...



2వ పేజీలో...

## అసెంబ్లీ గడపను తాకేదెవ్వరు

**అధికార బీఆర్ఎస్‌కు అభ్యర్థులే భరోసా..**

**ప్రతిపక్ష కాంగ్రెస్‌లో ఆశావాహులకు తప్పని గోస..**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః
తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల అవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు గెలుపు కోసం

# టికెట్ల వేటలో కాంగ్రెస్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖులకు రాజకీయ భిక్ష పెట్టడమే కాకుండా వారికి రాష్ట్ర, దేశ స్థాయిలో మంత్రి పదువులు పొంది అట్టి పదవులకు వన్నె తెచ్చిన ఘన చరిత్ర ఈ నియోజకవర్గానిది. అలాంటి ఈ నియోజకవర్గానికి వచ్చే నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అధికార బీఆర్ఎస్ పార్టీ తరుపున ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేరు ప్రకటించి నెల దాటింది. ఈయన ఇప్పటికే నియోజకవర్గాన్ని ఒక సారి చుట్టుముట్టారు. ఇంకా కాంగ్రెస్‌పార్టీ తరుపున అభ్యర్థిని అదిష్టానం ప్రకటించక పోవడంతో ఆ పార్టీ కింది స్థాయి నాయకులలో ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఈ పార్టీ నుండి మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్య దర్శి పోటూరి మానవతారాయ్, డా. మట్టా రాఘమయి దయానంద్‌లు ఇటీవల జిల్లాస్థాయి ఉద్యోగాన్ని వదిలి కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం కొండూరు సుధాకర్ కృషి చేస్తున్నారు. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గం కావడంతో ఆంధ్రా, తెలంగాణ ప్రాంత ప్రజలు కలిసి మెలిసి ఉంటున్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ప్రాంత ప్రజలు జీవనం గడుపుతున్నారు. పూర్వం ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా సర్దార్ జలగం వెంగళరావు గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవులతో పాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తరువాత కేంద్ర మంత్రిగా పదవులు నిర్వహించి ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాతగా పేరు పొంది ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుగా స్వర్గీయ జలగం వెంగళరావు నిలిచారు. ఆ తరువాత ఆయన కుమారుడు జలగం ప్రసాద్‌రావు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి అలంకరించారు. అనంతరం తెలుగుదేశం తరపున తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులు పొంది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అభివృద్ధి ప్రధా తగా పేరు తెచ్చుకున్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన ఈ నియోజ కవర్గాన్ని జనరల్ స్థానం నుండి 2009లో ఎస్సీ రిజర్వ్ చేశారు. అప్పటి నుండి తెలుగుదేశం పార్టీ ప్రజలు 2009, 2014, 2018 మూడు దఫా లుగా జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున సండ్ర వెంకట వీరయ్య సైకిల్ గుర్తుపై గెలుస్తూ వస్తున్నారు. మారిన రాజకీయ పరిస్థితులను బట్టి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నుండి అ ధికార బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో సండ్ర వెంకటవ వీరయ్య తొలిసారిగా కారు గుర్తుపై పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకొని గ్రామాల్లో తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరి స్తూ నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలుస్తాననే ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ పర్యటిస్తుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ నేటికి ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించక పోవడంతో కింది స్థాయి కార్యకర్తల్లో గందరగోలం నెలకొంది. ఈ టికె ట్టు కోసం పైన తెలిపిన నలుగురు అ భ్యర్థులు దేశ రాజధాని ఢిల్లీలో కా ంగ్రెస్ అధిష్టాన వర్గం వద్ద పెద్ద ఎత్తున లాబింగ్ చేస్తున్నారు. ఎవరికి వారు మాకంటే మాకు టికెట్టు వస్తుందని పై నాయకుల అనుచరులు ఇక్కడ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మొన్నటి వరకు అధికార బీఆర్ఎస్‌ను తిరుగులేని నాయకులుగా వెలిగినా, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఇటీవల కాంగ్రెస్ తీర్థం పుచ్చు కోవడంతో ఆ పార్టీకి జోష్ పెరిగినట్లుయిందని రాజకీయ పార్టీల విశ్లేషకులు అంటున్నారు. ఈ నాయకుల ఇద్దరి ప్రమేయంతో ఇక్కడ అభ్యర్థి ఎంపిక జరిగే అవకాశం ఉందని, వీరిద్దరు పై నలుగురు వ్యక్తులలో ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారో 4, 5 రోజులలో తెరపడే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## అసెంబ్లీ గడపను తాకేదెవ్వరు..

(మొదటి పేజీ తరువాయి..)

కొత్త కొత్త ఎత్తుగడలకు సిద్ధం అవుతున్నాయి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దాదాపు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ కొనసాగే అవకాశాలు ఉండగా అధికార బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ముందుగానే ప్రకటించి వీరే మా భరోసా అంటూ ఎన్నికల శంఖారావం పూరించింది. ఎట్టి పరిస్థితిలోను ఈ దఫా అధికార బీఆర్ఎస్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా ఎన్నికల భరిలోకి దిగుతున్న కాంగ్రెస్ కనీసం తమ సిట్టింగ్ అభ్యర్థులకు కూడా సీటుపై భరోసా ఇవ్వకపోగా అనేక నియోజకవర్గాల్లో ఆశావాహుల సంఖ్యను పెంచి గ్రూప్ రాజకీయాలకు తెరలేపడంతో కాంగ్రెస్ ఆశావాహులకు గోస తప్పడం లేదు. ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ జరుపుతున్న వ్యూహ రచనలో భాగంగా అమ్మకాలు, కొనుగోళ్ల కోసం ప్రతి నియోజకవర్గంలో చిన్నచితకా నేతలతో అధినాయకులు జరుపుతున్న లావాదేవీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. పట్టుమని పది ఓట్లను కూడా పోలింగ్ బూత్‌లకు తరలించలేని నాయకులుగా చలామణి అవుతున్న వ్యక్తుల ఇళ్లకు పోటీల్లో ఉన్న అభ్యర్థులు రహస్యమంతనాలు జరిపేందుకు సిద్ధం అవుతుండటంతో ఓటర్లను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఎంతో ప్రత్యేకత సంతరించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికార బీఆర్ఎస్ ఐదు సీట్లలోనూ గెలవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే క్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావును తమ లక్ష్యంగా ఎంచుకుని ప్రతిపక్షమైన కాంగ్రెస్ కదుపుతున్న పావులు జిల్లా రాజకీయ స్వభావాన్ని పూర్తిగా మార్చివేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఊహించని దెబ్బ కొట్టి శాసన సభలో ప్రతిపక్ష హోదా లేకుండా చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏ ఒక్కర్ని అసెంబ్లీ గడప తాకనివ్వమనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గడప గడపకు కాంగ్రెస్ పేరిట సాగిస్తున్న ప్రచారం ఓటర్ దేవుళ్లలో కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుందనే చెప్పాలి. ఇదే మార్గంలో జిల్లాలో ఏ ఒక్క సీటును ఓడిపోయేందుకు సిద్ధంగా లేమని తమ పార్టీ, తమ ప్రభుత్వం అనుసరించిన విభిన్న పథకాలే తమను ఖచ్చితంగా గట్టు చేర్చుతాయని విశ్వాసంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ అందుకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలను ప్రచారం వైపు గట్టి దృష్టి పెట్టేలా నిరంతర పర్యవేక్షణతో జిల్లా అధ్యక్ష హోదాలో ఎమ్మెల్యే రేగా కాంతారావు విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ సిట్టింగ్ స్థానమైన భద్రాచలం శాసన సభ స్థానంలోనూ తన పట్టు పెంచుకునేందుకు ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో జరిపిన పర్యటన సత్ఫలితం ఇచ్చిందనే చెప్పాలి. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను తమ పార్టీలోకి ఆహ్వానించి భద్రాద్రి నియోజకవర్గంలో పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిన రేగా తన సొంత నియోజకవర్గంలోనూ అదే హవా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మొత్తం తనవైపే ఆకర్షించేలా ప్రత్యేకతతో ముందుకు వెళ్తున్న రేగాకు ప్రత్యర్థిగా నేను ఉన్నానని ఘంటాపథంగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకునే ప్రత్యర్థి లేకపోవడంతో గెలుపుపై రేగా గట్టి ధీమా ప్రదర్శిస్తున్నారు. వాస్తవానికి రేగాను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ప్రధాన అనుచరుడు మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును ఖచ్చితంగా పినపాక నుండి గెలిపించి తీరడం ద్వారా తన శపథాన్ని నెరవేర్చుకునేందుకు గట్టిగా పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ అసంతృప్తులను తనవైపుకు తిప్పుకునేందుకు ఇప్పటికే వ్యూహ రచన పూర్తయినట్లు తెలిసింది. అత్యంత ఖరీదైన ఎన్నికలుగా 2023 సార్వత్రిక ఎన్నికలు రికార్డు సృష్టించబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో పినపాక శాసన సభ స్థానం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కో పార్టీ నుండి సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ తరుపున ఒక్కో ఓటుకు రూ.300 ఓటర్లకు పంపిణీ అయినట్లు ప్రచారంలో ఉండగా ఈ ఎన్నికల్లో ప్రతి ఓటుకు ఒక్కో పార్టీ నుండి రూ.500-1000 వరకు ధర పలికేట్లు ఉందని చర్చ కొనసాగుతోంది. ఖద్దర్ చొక్కాల్లో నేతలుగా చలామణి అయ్యేవారు ఒక్కొక్కరు లక్షల్లో తమ ధర తామే ప్రకటించుకుని అభ్యర్థులతో బేరాలు కొనసాగిస్తున్నారు. నోటు చుట్టే తిరుగుతున్న ఈ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ అభ్యర్థులకు సీటుపై భయం లేకపోయినప్పటికీ ప్రధాన ప్రత్యర్థిగా ఉండబోతున్న కాంగ్రెస్‌లో మాత్రం అభ్యర్థులకు సీటుపై భరోసా దక్కకపోవడంతో ఇప్పటి వరకు వారి ప్రచారం, ప్రసంగాలు, హామీలు చప్పగానే సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కూడా తమ అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తే రాజకీయ స్వభావం పూర్తిగా మారే అవకాశం ఉంది.

## రూ.19.5 లక్షల విలువ గల 78కిలోల గంజాయి పట్టివేత

### -వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బుధవారం ఉదయం ఆర్‌టిఏ చెక్‌పోస్ట్, కూనవరం రోడ్, భద్రాచలం వద్ద పిఐఎస్ రావు ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తుండగా వరంగల్‌కు చెందిన కందిపెల్లి మహేష్, అందాసు హరీష్‌లు బెలినో కార్‌లో 40కిలోల గంజాయి ఇట్టి కార్ వెనుకాలే వరుసగా టాటా ఇండిగో కార్‌లో 38కిలోల గంజాయితో చిత్రకొండ, మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన సంజీవ్ కుమార్ భాట్రా ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడంతో జరిగింది. మరో ముగ్గురు టాటా ఇండిగో కారు దూకి పారిపోవడం జరిగింది. వారిని పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ .. సీలేరుకు చెందిన పంగి బాబు, కూర పూర్ణ, సునీల్ అని తెలిసింది. ఇట్టి గంజాయిని హైదరాబాదులోని ఓల్డ్ సిటీ కి చెందిన నందక్క అనే మహిళకు అమ్మడానికి వెళ్తున్నట్టుగా నేరం ఒప్పుకోవడం జరిగిందని వెల్లడించారు. కారు ఓనర్లు కూడా కేసు నమోదు చేయడం జరిగిందని, మొత్తం 78కిలోల గంజాయి పట్టుకొనగా ఇట్టి పట్టుబడిన గంజాయి విలువ రూ.19.5లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. నేరస్తుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు కూడా సీజ్ చేయడం జరిగింది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగింది.



## పదిరూపాయల కోసం ప్రాణం తీసుకున్న బాలుడు

(మొదటి పేజీ తరువాయి..)


చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి చెందిన కనితి లక్ష్మణ్‌రావు కుమారి దంపతులకు సుధీర్‌కుమార్, శివరాం ఉన్నారు. కాగా సుధీర్‌కుమార్ (10) బుధవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం... అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న సుధీర్‌కుమార్‌ను మరో రెండు రోజుల్లో దసరా సెలవులు ఇవ్వనున్న క్రమంలో విద్యార్థులకు హోంవర్కు ఇచ్చే దానిలో భాగంగా విద్యార్థులందరూ నోట్‌బుక్స్ సిద్ధంగా చేసుకోవాల్సిందిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపినట్లు సమాచారం. దానిలోని భాగంగానే సుధీర్‌కుమార్ నోట్‌బుక్ కోసం మంగళవారం బడి నుంచి ఇంటికి వచ్చిన తర్వాత తాత కృష్ణయ్యను నోట్‌బుక్ కోసం మనవడు సుధీర్‌కుమార్ డబ్బులు అడిగినట్లు కృష్ణయ్య తెలిపాడు. రేపు ఇస్తామని చెప్పాడు. మరునాడు అనగా బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో తమ తల్లిని కుమారుడు నోట్ బుక్ కోసం పది రూపాయలు కావాలంటూ అడగటంతో ఆ కుటుంబం కడు పేదరికంలో ఉండటంతో ఇప్పుడు లేవన్న సాయంత్రం ఇస్తానని తల్లి చెప్పి పక్కింటికి వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉరేసుకొని వేలాడుతున్న అన్నను చూసిన తమ్ముడు శివరాం వెంటనే తల్లికి తెలపడంతో తల్లి వెళ్లి ఉరి తొలగించి భర్త లక్ష్మణ్‌తో హుటాహుటిన చంద్రుగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సుధీర్‌కుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులను వివరణ కోరగా... సుధీర్‌కుమార్ పాఠశాలలో వచ్చిన మాకు గ్రామంలో మృతి చెందినట్లు తెలిపారు. ప్రస్తుతం పరీక్షలు జరుగు తున్నాయని, మరో రెండు రోజుల్లో దసరా సెలవులు వస్తున్నాయని, విద్యా ర్థులందరికీ నోట్‌బుక్స్ కావాలని చెప్పలేదంటూ బుకాయిస్తున్నారు. సుధీర్ కుమార్ క్లాస్ మెంట్ స్నేహితుడు కన్నయ్య మాత్రం నోట్‌బుక్ కోసం వాళ్ల అమ్మని డబ్బులు అడిగినట్లు చెప్తున్నారు. అదేవిధంగా గ్రామంలో మరికొ ందరు కూడా నోట్‌బుక్ కోసమే తల్లిని డబ్బులు అడిగినట్లు తెలుపు తున్నా రు. ఏది ఏమైనా ఉపాధ్యాయుల అత్యుత్సాహమో లేక తల్లిదండ్రుల పేదరి కమో తెలియదు కానీ పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని ఆ పసి బాలుడు మనసుకు ఎంత కష్టం అనిపించిందో తెలియదు కానీ మృతి చెంది న ఘటన మండల ప్రజలందరినీ కలచి వేసింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులుకేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.


## సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైంది

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ సామాగ్రి చేయాల్సిన, చేయకూడని, చెక్‌లిస్ట్, హ్యాండ్ బుక్‌లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఇది వరకే విడివిడిగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు సంయుక్తంగా అవగాహన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చాయని ఆయన అన్నారు. పబ్లిక్ స్థలాల్లో ప్రచార సంబంధ హోర్డింగులు పోస్టర్లు తదితరాల తొలగింపు చేసినట్లు, ఎక్కడైనా ఇంకా దృష్టిలోకి వస్తే వెంటనే తొలగించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు క్రియాశీలం అయ్యాయన్నారు. చెక్ పోస్టులు పెట్టడం జరిగిందన్నారు. ఓటరును ప్రభావితం చేసే నగదు, ఆభరణాలు, మద్యం, వస్తువుల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వారంలోగా మరణించిన, షిఫ్ట్ అయిన, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారుచేసి పీవోకి ఇవ్వాలన్నారు. వల్నరబులిటీ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. జాయింట్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓటింగ్‌కు భయపడుతున్నవారిని అభద్రతాభావాన్ని తొలగించి, నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని, ఓటరును భయపెట్టే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే వారి దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. యువతతో బూత్ స్థాయి ఎవరెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సెక్టార్ పరిధిలో కనీసం 200మందికి సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేయించి, యాప్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో లోటర్న్ ఔట్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు స్వీప్ కార్యక్రమాల ద్వారా చైతన్యం తెచ్చి ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అయిన చోట పోలింగ్ కేంద్రాలు షిఫ్ట్ అయిన చోట ఓటర్లకు ఇట్టి విషయం తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. కొత్త ఓటర్లు ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా, బీఎల్‌వోల ద్వారా ఓటు వివరాలు తెలుసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం పోలింగ్‌కు 5రోజుల ముందు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా మాస్టర్ శిక్షకులు, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్ ఎన్నికల ప్రక్రియపై పోలింగ్ కు ముందు పోలింగ్ సందర్భంలో పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, రిటర్నింగ్ అధికారులు ఏసీపీలు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేతివాటం చూపిస్తున్న దొంగలున-వ్యవసాయ మోటరు వైర్‌లు చోరీ





*దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:* దమ్మపేట మండలంలో దొంగలు విచ్చలవిడిగా తమ చేతివాటం చూపిస్తున్నారు. రైతులు సాగు చేస్తున్న పొలాలోలన గల మోటర్‌లకు చెందిన వైర్‌లను అపహరించుకుపోతున్నారు. కాపర్ వైర్‌లను టార్గెట్ చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. మండల పరిధిలోని బుధవారం పలుచోట్ల ఇవి వెలుగులోకి వచ్చాయి. దీంతో అధికారులు మాట్లాడుతూ మోటర్ వైర్‌లు దొంగతనాలు జరుగుతున్న క్రమంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఇదే క్రమంలో దొంగలు తీసుకువచ్చే కాపర్ వైర్‌లను కొన వద్దని వ్యాపారులకు పోలీస్‌లు సూచిస్తున్నారు.

# బాలికలకు అండగా న్యాయ సేవాధికార సంస్థ

## న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ జావెద్ పాషా



*కొణిజర్ల,అక్టోబర్11,ప్రభాతవార్త:* న్యాయ సేవాధికార సంస్థ చట్టం ద్వారా బాలికలందరికి ఉచితంగా న్యాయ సహాయానికి అర్హులని వారికి అన్నివేళలా న్యాయ సహాయం పొందుటకు తగిన ఏర్పాట్లు ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూరినత మహమ్మద్ అబ్దుల్ జావెద్ పాషా అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం కొణిజర్ల మండల కేంనరదంలో గల కస్తూరిబా బాలికల పాఠశాల నందు ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తి జావెద్ పాషా మాట్లాడుతూ బాలికల రక్షణకు చట్టపరమైన న్యాయ సహాయం ఏ విధంగా పొందాలో బాలలకు వివరించి జిల్లా, మండలస్థాయిలో ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేశామని తెలిపి బాలికల రక్షణకు అన్ని విధాలుగా అండగా న్యాయ సేవాధికార సంస్థ ఉంటుందని, ప్రతిఒక్కరూ బాలికల పట్ల సహృదయం కలిగి ఉండాలని, ప్రతిఒక్కరూ బాలికల పట్ల సహృదయం కలిగి ఉండాలని, బాలికలకు సమాజంలో సమానమైన స్థానం కల్పించి వారి అభ్యున్నతికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం బాలికల చట్టాలపై అవగాహనకు వారికి క్విజ్ పోటీలతో పాటు నేను ప్రధాని అయితే బాలికలకు ఏం చేస్తావు అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు జిల్లా న్యాయమూర్తు తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రాగమయి



*కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త* మండల పరిధిలోని రఘునాథబంజర్‌లో తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అమ్మమ్మ అయిన కీ.శే. గూడూరు కమలమ్మ దశదిన కర్మకు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి భూక్యా శివకుమార్ నాయక్, కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, సత్యంబాబు, పొట్టేటి బ్రహ్మరెడ్డి, ఉస్మాన్, రామకృష్ణారెడ్డి, కుక్కా రానా, ప్రభాకర్ చౌదరి, మచ్చా వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, తూము నరసింహారావు, బత్తుల రామారావు, యనుమల రాము, తురాబ్ అలీ, పరిమి భరత్, నోటి కృష్ణారెడ్డి, బానోతు పంతులు ,దామల సురేష్, నల్లగట్ల పుల్లయ్య, పాశం నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు

- నాడు పువ్వాడనగర్ నేడు చిమ్మపుడిలో
- కొరడా ఝూళిపిస్తున్న పోలీసులు
- అనుమతిలేని మద్యం సీసాలు పట్టివేత

*రఘునాథపాలెం ప్రభాతవార్త :* ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మూడురోజుల వ్యవధిలోనే బెల్టుషాపులపై కొరడా ఝూళిపిస్తున్నారు. ఈ నెల 9వ తేదీన ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై పోలీసులు బెల్టు తీశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా చిల్లరగా మద్యం బాటిళ్ల విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒకవైపు అనుమతులు లేకపోవడం మరోవైపు పరిమితికి మించి మద్యం సీసాలు వీధివీధిన కిరణాదుకాణాల్లో, హోటళ్లలో కూడలి ప్రాంతాల్లో రోడ్ల పక్కన యదేచ్ఛగా మద్యం విక్రయిస్తున్నారు. నగరానికి కూతవేటు దూరంలో రఘునాథపాలెం మండలం ఉన్నప్పటికి లైసెన్స్ ఉన్న ఖమ్మం లోనే దుకాణాల నుంచి గ్రామాలకు మద్యం బాటిళ్ల సరఫరా జరుగుతుంది. మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసిన అనంతరం రహస్య ప్రదేశాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా బెల్టు షాపుల్లో మద్యం బాటిళ్ల పోలీసుల తనిఖీ సందర్భంలో పట్టుబడ్డాయి. నాడు పువ్వాడ ఉదయ్‌నగర్ కాలనీలో సుమారు 20వేలు విలువ చేసే వివిధ రకాల మద్యం సీసాలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నేడు చిమ్మపుడి గ్రామంలో ఓ వ్యక్తి దుకాణంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించగా రు. 27,400 విలువ చేసే మద్యం బాటిళ్ల దొరుకాయి. ఈ దుకాణ యజమాని వద్ద బాటిళ్ల స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇదిలావుండగా సిఐ కరపటి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా విక్రయాలు జరిపినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# వాహన తనిఖీల్లో లక్ష గంజాయి పట్టివేత

*రఘునాథపాలెం అక్టోబర్ 11 ప్రభాతవార్త :* వాహనాల తనిఖీల్లో భాగంగా సుమారు 4 కిలోల గంజాయిని పట్టుకొన్న సంఘటన ఇది. రఘునాథపాలెం సిఐ కరపటి శ్రీధర్ కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో వైయస్‌ఆర్ నగర్ కాలనీవైపు రఘునాథపాలెం యాపిల్ కూడలిలో పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఆ సందర్భంలో ప్రయాణికులు ఆటోనుండి దిగి నడుచుకుంటూ కొంత దూరం వెళ్ళారు. అనుమానం వచ్చిన పోలీసులు వెంటపడి ఓ వ్యక్తి వద్ద బ్యాగును తనిఖీ చేయగా అతని వద్ద రెండు పొట్లాల్లో వున్న రు.లక్ష విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బుర్గంపాడు మండలం మోతీ పట్టీనగర్ గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్ చింతూరు, ఒడిస్సా సరిహద్దుల్లో కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. ఈ గంజాయిని ఖమ్మంలో అధిక ధరకి విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు సిఐ శ్రీధర్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:* నేలకొండపల్లి గ్రామం లోని పెట్రోల్‌బంక్ సెంటర్ నందు గల ప్రధాన రహదారి పై బుధవారం వేగంగా వచ్చిన లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్‌కు గాయాలైనాయి. ఈ ప్రమాదంతో ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ఇరుప్రక్కల పెద్ద సంఖ్యలో వాహనాలు నిల్చిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రమాదంలో గాయపడిన ఇరువురిని పోలీసులు వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హస్పిల్‌కు తరలించి, కేసు నమోదు చేసారు.

## ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడిన ఆటో



*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:* రాజేశ్వరపురం గ్రామం వద్ద గల సాగర్ కాలువలోకి బుధవారం ప్రమాదవశాత్తు ఆటో వేగంగా వెళ్ళి అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయింది. నేలకొండపల్లి నుంచి చెన్నారం గ్రామంకు ఆటో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద సమయంలో ఆటోలో డ్రైవర్ తప్ప ప్రయాణీకులు ఎవ్వరు లేకపోవడం గమనార్హం. ఆటో డ్రైవర్ ఎల్లేశం స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సాగర్ కాలువలో పడిపోయిన ఆటోను చెన్నారం గ్రామంకు చెందిన యువకులు తాడు సహాయంతో బయకు తీసారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి



*కారేపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :* కారేపల్లి మండలానికి చెందిన లారీ డ్రైవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ చెక్‌పోస్ట్ వద్ద మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... కారేపల్లి మండలం బస్వాపురానికి చెందిన ముప్పారపు శ్రీనివాసరావు (55) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి భద్రాచలం నుండి పాల్వంచ వస్తున్న క్రమంలో లారీ డ్రైవింగ్ చేస్తుండగా చెక్‌పోస్ట్ వద్ద అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఇది గమనించిన మిగతా వాహనదారులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి స్వగ్రామం బస్వాపురంలో శ్రీనివాసరావు అంత్యక్రియలు నిర్వహించారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### రూ.2.30లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:* ఎన్నికల నియమావళిలో భాగంగా స్థానిక పోలీస్‌లు సరిహద్దు ప్రాంతంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సరిహద్దు చెకోపోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఓ వాహనంలో ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2.30లక్షల నగదును పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఏటపాక మండలం రాజుపేట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ అనే వ్యక్తి దేవరపల్లి నుండి భద్రాచలం వెళ్తుండగా పోలీస్‌లు చేపట్టిన సోదాల్లో నగదును స్వాధీనం చేసుకున్నారు.




# భద్రాద్రిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహించే సన్నాహకల్లో భాగంగా బుధవారం భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను తీసుకొని అగ్రనేతను కలిసేందుకు హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాద్ వెళ్లిన భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్కని ప్రత్యేకంగా కలిసి సభ నిర్వహణ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని టీపీసీసీ, సీఎల్పీ నాయకులు సూచించారు.



టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎల్డిఎం కోఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, చిడెం మోహన్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు సరెళ్ల నరేష్, లంక శ్రీనివాస్, ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, తోటమల్ల సంగీతారావు, గుమ్మడి శీను, కను బుద్ధి, దేవా, లంక శివ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావుపేట పాఠశాలలో ఉపాధ్యాయులు గైర్హాజరు

-ఉపాధ్యాయులు రాకపోవడంతో వెనుతిరిగిన విద్యార్థులు

-గైర్హాజరుపై స్థానిక సర్పంచ్ ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సుబ్బారావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బుధవారం విధులకు గైర్హాజరయ్యారు. దీంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు కొంతసేపు సమయం గడిపి విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులు లేక ఇంటికి వెనుతిరిగారు. ఇటీవల పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు ఉపాధ్యాయుడు మోహన్‌కుమార్‌ల మధ్య వివాదం జరుగుతుంది. ఈ వివాదం ముదరడంతో బుధవారం ఇద్దరు ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరయ్యారు. ఉపాధ్యాయులు గైర్హాజరు విషయమై స్థానిక సర్పంచ్ దుమ్ముగూడెం ఎంఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. సంబంధిత విషయమై దుమ్ముగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జే.వీ.రామారావును ప్రభాతవార్త వివరణ కోరగా ఉపాధ్యాయులు ఇద్దరు లిఖితపూర్వక ఎటువంటి సెలవు చీటి ఇవ్వలేదని, వీరిద్దరి గైర్హాజరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా మోహన్‌కుమార్ అనే ఉపాధ్యాయుడు జ్వరం కారణంగా సెలవు ఇప్పించాలని వాట్సాప్ ద్వారా లెటెర్ పంపించినట్లు తెలుస్తుంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చర్ల ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి, పార్టీ ప్రజలకు ఇస్తున్న హామీలను మెచ్చి చర్ల మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన 15 మంది యువకులు బుధవారం చర్ల జడ్పీటీసీ ఇర్ప శాంత ఆధ్వరనంయలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపుకు యువకులు కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మడకం పద్మ, ఉప్పరిగూడెం సర్పంచు ఎలకం నరేంద్ర, చర్ల ఉపసర్పంచ్ సిరిపురపు శివ, సీనియర్ నాయకులు చీమకుర్తి భద్రం, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బోర పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ నేపథ్యంలో బూర్గంపహాడ్ శివారు నందు తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతము చెక్‌పోస్ట్ వద్ద బుధవారం పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. వీరితోపాటు స్థానిక ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐలు నాగ బిక్షం, ఏసుభు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వాహనాల తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ సూచించారు. భద్రాచలం పట్టణం సమీపంలో గల బ్రిడ్జి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును బుధవారం ఏఎస్పీ పరితోష్ పంకజ్, టౌన్ సీఐ నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణ పరిధిలో నాలుగు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 24 గంటలు వాహనాల తనిఖీ కొనసాగుతుందని అన్నారు. చెక్ పోస్టు మీదుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, రవాణాపై నిఘా మరింత పటిష్టం చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం, బంగారం, వెండి, పేలుడు పదార్థాలు, మారణాయు ధాలు వంటి వస్తువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో పట్టుబడిన వాటికి సరైన ఆధారాలు చూపించాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు, బంగారం రవాణ చేయకూడదని అన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, రూ.50వేలకు మించి తరలిస్తే సీజ్ చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈ తనిఖీల్లో టౌన్ ఎస్ఐలు మధుప్రసాద్, పీవీఎన్‌రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హై కోర్టు, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు భద్రాచలం ఇంచార్జి జడ్జి వెంకటేశ్వర్లు చైల్డ్ మ్యారేజీ ఫ్రీ ఇండియా కాంపెయిన్ ఆదేశాలతో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సారపాక గవర్నమెంట్ హై స్కూల్ నందు బాలికలను అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా వాలంటీర్లు ఎం.సంజీవరెడ్డి ఎన్‌జీవో, పి.కవిత ఏఆర్పటు చేశారు. ఈ సదస్సులో ముందుగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం లాయర్స్ ప్రతి అమ్మాయి ధైర్యం, పట్టుదల, చదువులు కలిగిన శక్తులుగా ఎదగాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లాయర్ బాసం శారదా, లీగల్ రిటైనర్ లాయర్ పేరాల వెంకటేశ్వర్లు, జైల్ లీగల్ క్లినిక్ మెంబర్ పామరాజు తిరుమలరావు, హైస్కూల్ హెడ్ మాస్టర్, దూద్ అండ్ అధ్యాపకులు పాల్గొన్నారు.




## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఎండీఓకి వినతిపత్రం

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ కొయ్యూరు రేగుంట గ్రామానికి చెందిన ప్రజలు 2000 సంవత్సరం నుండి కొయ్యూరు రేగుంట గ్రామస్తులు పోడు భూములు కొట్టకొని పోరాటం చేసి రక్తం చిందించి కేసులపాలైతే మేము సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్ట్ వారు తప్పుడు సర్వేలు చేసి కొంతమంది స్వార్థపరులకు పట్టాలు చేపించుకోవడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో చర్ల ఎంపీడీఓకి వినతిపత్రం ఇచ్చారు. ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరి సమక్షంలో గ్రామసభ నిర్వహించి కొయ్యూరు రేగుంట గ్రామ ప్రజలందరికీ సమానంగా పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, రామకృష్ణ, ఇరుప సమ్మక్క, లక్ష్మి, నరసింహ, రాజమ్మ, భద్రమ్మ, సావిత్రి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో 30వ రోజు రిలే నిరాహార దీక్ష

సారపాక ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ, ఐటీసీ టీఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు 30వ రోజు రిలే నిరాహార దీక్షలో తాళ్లూరి జగదీశ్వర్ రావు, నెట్టం భాస్కర్‌రావు, కాకర్ల రామచంద్ర మౌళి, పల్నిటి కిషోర్, కర్రీ రమేష్ నాయుడు, గుణగంటి విశ్వనాధం దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టీఎన్‌టీయుసీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి పువ్వాడతో భట్టి విక్రమార్క రహస్య ఒప్పందం

## -ఓటమి చెందే అభ్యర్థికి తిరిగి బిఆర్ఎస్ టిక్కెట్-3న బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తా

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రామ్మూర్తి వెల్లడి

*మధిర,అక్టోబర్11ప్రభాతవార్త*

ఖమ్మంలో మంత్రి పువ్వాడ గెలుపు కోసం మధిర లో భట్టివిక్రమార్క తో ఇరువురు ఒకరికొకరు పరోక్షంగా సహకరించే అంగీకారంలో బాగంగానే ఓటమి చెందేవ్యక్తిగా ఉన్న నాయకునికి మధిర బిఆర్ఎస్‌పార్టీ టిక్కెట్ ఇప్పించారని బిఆర్ఎస్ సీనియర్‌నాయకుడు బొమ్మెరరామ్మూర్తి ఆవేదనతో ఆరోపనలు చేసారు.



బుధవారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2001 కు ముందు నుండే తెలంగాణ రాష్ట్రసాధన దిశగా అడుగులేసిన ఉద్యమపోరాటంలో నేటి సిఎం కెసిఆర్‌తో కలిసి రాష్ట్రంలో తిరిగానన్నారు. మధిర ప్రాంతంలో 2010నుండి తెలంగాణ మలిదశ ఉద్యమపోరాటంలో పాలుపంచుకున్నతాను పలు కేసుల్లో జైలుకు వెళ్ళానన్నారు. పార్టీకి కార్యకర్తగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ నేటివరకు తనకు న్యాయం జరుగకపోతుందా అన్న ఆశలో ఉన్నానని, కాని దళితున్నైన తన పట్ల అధినాయకత్వం చూపిన నిరాదరణ,నిర్లక్ష్యధోరణి తనకు ఆవేదనను మిగిల్చిందన్నారు. మధిర నియోజకవర్గంలో మూడుసార్లు ఓటమి చెందిన వ్యక్తికి, తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకి ఐన వ్యక్తికి ప్రాధాన్యతనిస్తూ జరుగబోయే ఎన్నికల్లో టిక్కెట్‌ను ఇవ్వడంను తాను, జిల్లాలోని అనేక మంది ఉద్యమకారులు,పార్టీ నేతలకు విస్మయానికి గురిచేసిందన్నారు. తాను చేసిన తప్పేంటో తెలియచేయకుండ తనపై పరోక్షంగా వేటు వేస్తున్నారన్న ఆయన, దమ్ము ధైర్యం ఉంటే తాను పార్టీకి ద్రోహం చేసి ఉంటే బహిష్కరించాలని సవాల్ చేసారు. జిల్లాలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీ తో రహస్య ఒప్పందం చేసుకున్నారని, తనకు టిక్కెట్ ఇస్తే గెలుస్తానన్న ఆలోచనతోనే మంత్రి ఆలోచనల మేరకే తనకు అధిష్టానం విస్మరించిందని తీవ్ర ఆరోపనలు చేసారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకై కృషిచేసిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఆయనను అక్రమ కేసుల్లో జైలుకు పంపడంను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారున్నైన తనకు మధిర ప్రజలు ఆదరిస్తున్నారని, తాను మధిర నుండి బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగనున్నానని, నవంబర్3న నామినేషన్ వేయనున్నట్లు రామ్మూర్తి ప్రకటించారు. ఈసమావేశంలో నాయకులు బొబ్బిళ్ళపాటిబాబూరావు తదితరులున్నారు.




## త్వరలోనే కోర్టు ఏర్పాటుకు కృషిచేస్తా :జిల్లా జడ్జి



*మధిర, అక్టోబర్11ప్రభాతవార్త*

మధిరలో ఇటీవలి మంజూరైన సీనియర్ సివిల్‌జడ్జికోర్టును త్వరలోనే ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తానని జిల్లా న్యాయమూర్తి బిఎస్. జగ్జీవన్‌కుమార్ మధిర న్యాయవాదులకు హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలో తనను కలిసిన మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు మధిరలో నూతన కోర్టు మంజూరుకు బాద్యతాయుతమైన కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈసందర్భంగా వారు మధిరకు మంజూరైన కోర్టును సాధ్యమైనంత త్వరలో ఏర్పాటుచేయడంతో పాటు మధిరకోర్టు నూతన భవన నిర్మాణానికి నిధుల విడుదలకు సంబందించి తక్షణ చర్యటు చేపట్టాలని జడ్జిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా జడ్జి ఆమేరకు హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు పేర్కొన్నారు. రాష్ట్రబార్‌కౌన్సిల్‌సభ్యులు కొల్లిసత్యనారాయణ,ఖమ్మం అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాలకృష్ణారావు, బార్ అధ్యక్షుడు బోజెడ్లపుల్లారావు,సుంకుమోహన్‌దాస్,నంబూరిజనార్ధన్,ఏడునూతలశ్రీనివాసరావు,నెల్లూరిరవి,కట్టాపూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి

### -నియోజకవర్గ పరిధిలోని అధికారులతో ఆర్డీవో గణేష్



*మధిర,అక్టోబర్11ప్రభాతవార్త*

నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ప్రతిఒక్కరు బాద్యతాయుతంగా పనిచేయాలని ఆర్డీవో,సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి గణేష్ తెలిపారు. బుధవారం మధిరపట్టణంలోని ఎంపిడివో కార్యాలయం లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని



నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపార్టీలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రచారాలను ఇతర కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, ఈక్రమంలో నియమావళితో కూడిన సమీక్షను చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యకలాపాలను, సభలు,సమావేశాలను,ఖర్చులను అంచనావేసేందుకు ప్రత్యేకంగా 6కమిటీలను వేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసేందుకు కృషిచేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో క్రైం పిఎస్ ఎసిపి టి.రవి, మధిర సిఐ జె.వసంత్‌కుమార్,తహశీల్దార్ వెంకటేశ్వర్లు, కమీషనర్ రమాదేవి తదితరులున్నారు.

**రాజకీయనాయకులతో సమావేశం :** తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో రాజకీయపార్టీలకు చెందిన నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. నిబంధనల మేరకు నడుచుకోవాలని పలు సూచనలు చేసారు.

## పోలీసుల తనిఖీలు



*బోనకల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

ఆంధ్రా తెలంగాణ అంతరాష్ట్ర చెక్‌పోస్టును మధిర ఎన్నికల అధికారి గణేష్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన వెంట వైరా ఎసిపి రెహమాన్, పొన్నం చందర్, స్థానిక ఎస్ఐ సాయి కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్ నాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ముగ్గురికి 10సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ శుక్రవారం ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె. వినోద్ తమ సిబ్బందితో 13-10-2019న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనం చేకింగ్ చేస్తుండగా మారుతి సుజుకి కారు నెం. టి.ఎస్.29-ఎఫ్8568 కారులో హైదరాబాద్ నల్లగొండ జిల్లాకు చెందిన మాలోత్ వినోద్, సపరిత్ అనిల్, భానోత్ శివ, భానోత్ శంకర్‌లు ఒరిస్సా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొని అధిక లాభాలు పంచుకుందామని 10ప్యాకెట్లు గంజాయి 62.210 దొరుకగా వారు నేరము ఒప్పుకున్నారని పంచనామ ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ టి స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. ముగ్గురికి ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.1లక్ష జరిమాన ముగ్గురికి విధిస్తూ తీర్పు చెప్పారు. నాలుగవ ముద్దాయి నల్గొండ జిల్లాకు చెందిన భానోత్ శంకరుపై కేసు కొట్టివేస్తూ విడుదల చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం . హరి గోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఏఎస్ఐ గంజి శశిధర్‌లు సహకరించారు.

## పేకాట రాయుళ్ళపై కేసు నమోదు

**కామేపల్లి, :** బర్లగూడెం గ్రామంలో స్మశాన వాటిక సమీపంలో 5 గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో పోలీస్ సిబ్బంది బుధవారం పట్టుకొని వారి వద్ద నుండి రూ.1,320లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.5గురు వ్యక్తుల్లో కొయ్యడ కుమారస్వామి, ధరావత్ రామా అని ఇరువురు దొరికారని, మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారని ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు.పెద్దల సమక్షంలో పంచినామా నిర్వహించి ఆ 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం వినతి పత్రం



*బోనకల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మికులు 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు బుధవారం అందజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మికులు భద్రాచలం సీతారాములు, వెంకట రానారాయణ, నాగమణి, నాగేశ్వరరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## దళిత బంధు కృతజ్ఞత సభలు

### కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



*బోనకల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం (ఎల్), లక్షినమపురం, తూటికుంట్ల గ్రామాల్లో కెసిఆర్ దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా బోనకల్ మండలాన్ని



ఎంపిక చేసినందుకు కృతజ్ఞతగా మూడు గ్రామాల్లో బుధవారం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తూటికుంట్లలో కాంగ్రెస్, వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో 50 కుటుంబాల వారు చేరారు. వారికి జడ్పీచైర్మన్ లింగాల కమలరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల బాబు, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జురావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బాల్యవివాహాల వల్ల నష్టాలే ఎక్కువ

**-బాల్యవివాహాలు నిషేధ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హై కోర్టు హైదరాబాద్ ఆదేశాల మేరకు భద్రాచలం జడ్జీ వెంకటేశ్వర్లు సమక్షంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కే.రేగుబల్లి 1, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల పారాలీగల్ వాలంటీర్ పిలకా వెంకటరమణారెడ్డి విద్యార్థినిలతో మాట్లాడుతూ .. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు నష్టాల గురించి వివరించారు. 2006వ సంవత్సరంలో బాల్యవివాహాల నిషేధ చట్టం అమలులోకి



వచ్చిందని, 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలు, 21 సంవత్సరాలు నిండిన అబ్బాయిలు మాత్రమే వివాహాలు చేసుకోవాలని, ప్రతి అమ్మాయి పట్టుదల ధైర్యంతో చదువులు కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు అంతం చేయడానికి విద్యార్థినిలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. దుమ్ముగూడెం కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, కే.రేగుబల్లి 1 హెచ్ఎం బీ.నాగమణి, పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా కిట్లు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధితో బాధపడుతున్న వారికి ఫైలేరియా కిట్‌లను బుధవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామంలో ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఈ ఫైలేరియా కిట్‌లను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఫైలేరియా వ్యాధి గ్రస్తులు వైద్యఆరోగ్యశాఖ అందిస్తున్న కిట్‌లను వినియోగించుకునే విధానంపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంత్, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ రావడంతో వివిధ రాజకీయ ఫ్లెక్సీలు తొలగింపు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కేంద్ర ఎన్నికల కమీషన్ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించే తేదీలను ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమలులో వచ్చినందున దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు తన సిబ్బందితో ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నికల నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు, పార్టీల నాయకులు పాటించాలని, అనుమతులు లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

**-పోలీసుల వాహనతనిఖీల్లో బయటపడ్డ నాటుసారా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం పోలీసులు బుధవారం మండలంలో చేపట్టిన వాహన తనిఖీలలో అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 80 లీటర్ల సానటుసారాను స్వాధీన పరుచుకున్నారు. బుధవారం ద్ముసై కేశవరావు తన సిబ్బందితో కలిసి తూరుబాక గ్రామశివారులో వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసు వారిని చూసి కంగారు పడుతూ కనిపించగా పోలీసులు అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 10 లీటర్ల నాటు ఉండడాన్ని గనించి అదుపులోకి ప్రశ్నించగా .. దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు సాగర్‌గా గుర్తించారు. ఛత్తీస్‌ఘడ్‌లో తక్కువ ధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో అమ్ముతున్నట్లు అతను పోలీసులకు చెప్పాడు. దీంతో నాటుసారాతో పాటు వాహనాన్ని స్వాధీన పరుచుకుని అట్టి కనుకు సాగర్‌ను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో వాహన తనిఖీల్లో పెద్దనల్లబెల్లి గ్రామశివారులో హెడ్ కానిస్టేబుల్ క్రిష్టయ్య వాహనాల తనిఖీలు చేస్తుండగా సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యా రవి వద్ద 70 లీటర్ల నాటుసారాను ,వాహనాన్ని స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం సుడిగాలి పర్యటన

**-అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకు పరామర్శ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు బుధవారం దుమ్ముగూడెం మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలను, మంగళ, బుధవారాలలో వివిధ కారణాలతో మృతిచెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. దుమ్ముగూడెం మండలం వైట్‌నాగారం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన పొడియం కన్నయ్య (90) మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అలాగే ఇటీవల వైట్‌నాగారం గ్రామంలో పిడుగుపడి మృతిచెందిన పాయం వీరయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అనంతరం దుమ్ముగూడెం గుండివారిగుంపులో పాముకాటుతో మృతిచెందిన గుండి వెంకటేశ్వర్లు (90) మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, బొల్లి వెంకటరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ రికవరీ

**-బాధితుడికి సెల్‌ఫోన్ అందించిన దుమ్ముగూడెం పోలీసులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

సెల్ పోగొట్టుకున్న మేకల సర్వేశ్వరరావు అనే బాధితుడికి దుమ్ముగూడెం పోలీసులు సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధితుడికి అందించారు. మేకల నాగరాజు అనే వ్యక్తి ఇటీవల తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్ వివరాలను పొందు పరిచి అప్‌లోడ్ చేశాడు. ఇట్టి విషయమైదుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్‌లో పొందుపరిచిన వివరాల ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసిన పోలీసులు బాధితుడు నాగరాజుకు బుధవారం పోలీసు స్టేషన్ వద్ద మొబైల్‌ఫోన్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎస్సై పోటు గణేష్ మాట్లాడుతూ .. ప్రజలు ఎవరైనా తమ స్మార్ట్ ఫోన్‌లను పోగొట్టుకున్నట్లయితే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని, తద్వారా త్వరగా వారి మొబైల్‌లను పట్టుకోవడం జరుగుతుందని, ప్రజలు ఈ సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రెండు నాటు తుపాకులు స్వాధీనం

**- నలుగురిపై కేసు నమోదు**

**- విలేఖరుల సమావేశంలో డీఎస్పీ రెహమాన్**

*జూలూరుపాడు, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:*



వ్యవసాయ రైతుల వద్ద నుంచి రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నామని, వాటిని వినియోగిస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ వివరించారు. బుధవారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని సూరారం గ్రామంలో జూలూరుపాడు పోలీసులు కార్డన్ సెర్చ్ చేసి తిరిగి వస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో జూలూరుపాడు వచ్చే దారిలో సూరారం అటవీ ప్రాంతంలో జూలూరుపాడు మండలం నల్లబండబోడుకు చెందిన ముక్తి నరసింహారావు, ఏన్కూరు మండలం కాలనీ నాచారంకు చెందిన భాగం కన్నయ్య, జూలూరుపాడు మండలం సూరారం గ్రామానికి చెందిన గడిగడ రాములు, చంద్రుగొండ మండలం బెండాలపాడుకు చెందిన గుగ్గం మునయ్యలు నలుగురు రెండు తుపాకులతో పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకొని విచారించారు. వారు నలుగురు స్నేహితులని, అటవీ జంతువుల వేట కోసం గత కొద్ది నెలల క్రితం పోకలగూడెం గ్రామానికి చెందిన భూక్యా హరి వద్ద రెండు నాటు తుపాకులు ఒక్కొక్కటి రూ.4 వేలకు కొనుగోలు చేసి అప్పుడప్పుడు వేటకు వెళ్తుండేవారని, రాబోయే ఎలక్షన్ గురించి పోలీసులు తనిఖీలు ఎక్కువగా చేస్తున్నందున వీరంతా భయపడి ఆ తుపాకులను అడవిలో దాచిపెట్టి ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిని వాడుదామని అనుకొని బుధవారం ఉదయం ఆ నలుగురు కలిసి సూరారం అటవీ ప్రాంతంలోకి వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు చెప్పారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని, వారి వద్ద నుంచి రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీఐ శ్రీనివాసరావు, చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి, హెడ్ కానిస్టేబుల్ శివాజీ గణేష్, సిబ్బంది వెంకటేశ్వర్లు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతనాలకు కళాశాల విద్యార్థులు ఎంపిక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2023 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కొండా సాయితేజ, పిలకా సాయి అలేఖ్య, పాయం పూజ, కల్లూరి అంజలి, ఎస్కే శభానా, ఎం.యువశ్రీ,కృష్ణసాయి, కర్రి రోహన్, అనే విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ ప్రతి సంవత్సరం అందించే జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు పలువురు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




# కమ్యూనిజం మర్చిపోయిన కామ్రేడ్‌లు

## - దొరల గడీల దగ్గర కాపలా కాస్తున్నారు
## - బీఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటైన వ్యాఖ్యలు

చండ్రుగొండ, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: కమ్యూనిజం మర్చిపోయిన కామ్రేడ్‌లు సీట్ల కోసం దొరల గడీల దగ్గర కాపలా కాస్తున్నారని బీఎస్పీ పార్టీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మండల కేంద్రం చండ్రగొండలోని అంబేద్కర్‌నగర్‌లో ఆ పార్టీ కార్యకర్త కంచర్ల రాములు కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు



కమ్యూనిస్టులు తొలుతసీఎం కేసీఆర్ ఇచ్చే సీట్ల కోసం ఫాంహౌజ్ వద్ద పడిగాపులు కాశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తలుపు తట్టారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ డబ్బు, మద్యం ఎన్నికల్లో పారించబోతుందని విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే మద్యం బెల్టు షాపులను రద్దు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వరగని ప్రజలను కలుపుకొని ఎన్నికల్లో ముందుకెళ్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బీఎస్పీ పార్టీని ప్రతీ ఇంటికి, గడప గడపకు తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బీఎస్పీ పార్టీని ప్రతీ ఇంటికి గడప గడపకు తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో అధికారం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం అధికారం చేపట్టాక ప్రతీ కుటుంబానికి 100 ధీమా కల్పిస్తానతమన్నారు. ప్రతీ నియోజకవర్గంలో పాడో మంత్రులను ఏర్పాటు చేస్తామన్నారు. జెండా ఎజెండా పూర్తిగా పేదల అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ బీఎస్పీ పార్టీ గుర్తు ఏనుగుపై వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జి యెర్రా కామేష్, మండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య పాల్గొన్నారు.

## ఎస్సీలకు రిజర్వేషన్లు అమలుకు మ్యానిఫెస్టోలో పెట్టండి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి క్లబ్‌లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో సగం భూభాగం ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు రాజ్యాంగవరమైన రిజర్వేషన్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఉద్యోగ ఉపాధి స్థానిక అవకాశాలు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, గృహలక్ష్మీ లాంటి పథకాలు ప్రాథమిక హక్కులు నోచుకోని దుస్థితి దాపురించిందని వెల్లడించారు. స్పందించిన బీఎస్పీరాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ మేనిఫెస్టోలో తప్పకుండా పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజిని అంబేద్కర్, కాకెల్లి సైమన్, రాములు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్వనూరు ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్ఎంపై విచారణ చేపట్టాలి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:



ఉల్వనూరు ఏజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలకు చెందిన జీసీసీ బిల్లులపై జీసీసీలో తీసుకున్న సరుకులకు పెండింగ్ బిల్లులకు గాను జీసీసీ ఖాతాలో జమ చేయకుండా బిల్లులు పొందిన ఉల్వనూరు ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్ఎంపై ఆరోపణలు వినిపిస్తున్న సందర్భంగా ఈ విషయంపై జీసీసీ పాల్వంచ అధికారిని వివరణ కోరగా తీసుకున్న సరుకులకు క్యాష్ రూపంలో చెల్లించేందుకు వెసలుబాటు లేనందున బ్యాంకు డీడీల రూపంలో జీసీసీకి జమ చేసినట్లుగా చూపాల్సి ఉంటుందని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, ముత్తవరపు జానకీరాంలు ఆరోపించారు. జీసీసీకి ఎటువంటి రూపంలో కూడా జమ కానీ బిల్లులపై పలు అనుమానాలు వ్యక్తం చేరశారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## జేవీఆర్‌వోసీలో బోర్ వేయించాలి

కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:



సత్తుపల్లి జేవీఆర్‌వోసీ ప్రారంభ సమయంలో ఉద్యోగుల నీటి అవసరాలకు ఒక బోర్ వేయించడం జరిగిందని, అప్పటి నుంచి ఓసీ దినదినాభివృద్ధి చెందుతూ ఉద్యోగుల సంఖ్య పెరగడం వల్ల ప్రస్తుతం బోర్ నుంచి వచ్చే నీళ్లు సరిపోవడం లేదని, అందుకే కొత్త బోర్ వేయించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. జీఎం శాలెంరాజును కలిసి బుధవారం మెమోరాండం అందించారు. ఈ విషయంపై జీఎం సానుకూలంగా స్పందించి వెంటనే జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారి, ఏజీఎం సివిల్ రామకృష్ణలకు ఆదేశాలు ఇచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర, అక్టోబర్ 11, ప్రభాతవార్త: మండలంలోని గంట్లకుంట గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన బండి సోమయ్య, బత్తుల వెంకటయ్య, సాయిని నర్సమ్మ, జాటోతుబాలుల కుఉటుంబాలను మండల బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించి ఓదార్చారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన దుర్గోజు హనుమచారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు.

## ఆజాద్ అధికారసేన రాష్ట్ర అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్

కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:




అజాద్ అధికార్ సేన రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్తగూడెం సీనియర్ పాత్రికేయులు, ఉషోదయ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సూర్యాప్యాలెస్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆజాద్ అధికార్ సేన జాతీయ అధ్యక్షుడు అమితాబ్ ఠాగూర్, జాతీయ కార్యదర్శి దేవేందర్ సింగ్ రాణా, సెంట్రల్ కార్యాలయం లక్నో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి ఉత్తర్వులను పంపించడం జరిగింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆజాద్ అధికార్ సేన పార్టీ నుంచి కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అనుమతులు ఇచ్చారని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆజాద్ అధికార్ సేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. గడప గడపకు రాజ్యాంగం చేరేలా ప్రతీ పౌరుడికి సమన్యాయం జరిగేలా సబ్బండ వర్గాలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఇప్పటికే పలు అన్యాయాలపై అవినీతి, అణిచివేతలపై ఉషోదయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తన జర్నలిజం ద్వారా అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు అధినాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏర్పుల సుధాకర్‌రావు, అల్లపు శంకర్, దశరథ రజ్వా, సీమకుర్తి రామకృష్ణ, ఇమంది గణేష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బాలికా దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి విద్యార్థినులకు స్వీయ రక్షణ గురించి, విద్య యొక్క ఆవశ్యకత గురించి, సమాజంలో విద్యార్థినులుఏ విధంగా మెలగాలి, సమస్యలను ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాల గురించి వివరించారు. టీచర్ శౌరి ఇన్నయ్య, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా పాల్గొన్నారు.



## ఈ నెల 14 నుంచి ఉచిత రెజ్లింగ్ శిక్షణ

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా మైదానం ఈ నెల 14వ తేదీ నుంచి పది రోజుల పాటు బాల బాలికలకు ఉచిత రెజ్లింగ్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. దసరా సెలవులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ రెజ్లింగ్ శిక్షణ శిబిరాన్ని బాల బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఈ శిక్షణ శిబిరాన్ని రెజ్లింగ్ సీనియర్ క్రీడాకారిణి పెద్దపాటి నిహారిక, కోచ్‌గా వ్యవహరిస్తారని, మరింత సమాచారం కోసం 9949761181 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## క్రీడాకారులను అభినందించిన సీఈ

పాల్వంచ కేటీపీఎస్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:



కేటీపీఎస్ 5,6 దశల చెస్, క్యారమ్స్ క్రీడాకారులకు చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు జూరాల ప్లాంట్ ఆధ్వర్యంలో జరిగిన టీఎస్ జెన్కో స్టేట్ ఇంటర్ ప్రాజెక్ట్ చెస్, క్యారమ్స్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయిలో వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ సాధించిన క్రీడాకారులు చంద్రశేఖర్, సత్యం, ప్రభాకర్, సాగర్, దేవేందర్‌లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు మోక్షమ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

పాల్వంచ, అక్టోబర్ 11 - ప్రభాతవార్త: పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గాజులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కృష్ణసందీప్, డాక్టర్ అనూష, డాక్టర్ జ్యోతిలు పాల్గొని వైద్య పరీక్షలు పాల్గొన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రఘు, టీచర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం మర్చిపోయిన కామ్రేడ్‌లు

**- దొరల గడీల దగ్గర కాపలా కాస్తున్నారు**

**- బీఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటైన వ్యాఖ్యలు**



**చంద్రుగొండ, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
కమ్యూనిజం మర్చిపోయిన కామ్రేడ్‌లు సీట్ల కోసం దొరల గడీల దగ్గర కాపలా కాస్తున్నారని బీఎస్పీ పార్టీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మండల కేంద్రం చంద్రగొండలోని అంబేద్కర్‌నగర్‌లో ఆ పార్టీ కార్యకర్త కంచర్ల రాములు కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కమ్యూనిస్టులు తొలుతసీఎం కేసీఆర్ ఇచ్చే సీట్ల కోసం ఫాంహౌజ్ వద్ద పడిగాపులు కాశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తలుపు తట్టారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ డబ్బు, మద్యం ఎన్నికల్లో పారించబోతుందని విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే మద్యం బెల్టు షాపులను రద్దు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వరనగ ప్రజలను కలుపుకొని ఎన్నికల్లో ముందుకెళ్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బీఎస్పీ పార్టీని ప్రతీ ఇంటికి, గడప గడపకు తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బీఎస్పీ పార్టీని ప్రతీ ఇంటికి గడప గడపకు తీసుకెళ్లామన్నారు. రాష్ట్రంలో అధికారం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం అధికారం చేపట్టాక ప్రతీ కుటుంబానికి 100 ధీమా కల్పిసానతమన్నారు. ప్రతీ నియోజకవర్గంలో షాడో మంత్రులను ఏర్పాటు చేస్తామన్నారు. జెండా ఎజెండా పూర్తిగా పేదల అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ బీఎస్పీ పార్టీ గుర్తు ఏనుగుపై వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జి యెర్రా కామేష్, మండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య్య పాల్గొన్నారు.

# పటిష్ట పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం: కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**



శాసనసభ ఎన్నికల నిర్వహణకు పటిష్ట పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. విధులు కేటాయించిన నోడల్ అధికారులు విధుల నిర్వ హణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.

# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ పి.నిరంజన్‌రావు**

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**




బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాబూక్యాంప్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో తెలంగాణ రాష్ట్రన న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు చైల్డ్ మ్యారేజ్ ప్రతిజ్ఞను విద్యార్థుళ చేత చదివించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని, ఏ చిన్న సమస్య ఎదురైనా జీవితంలో సవాల్‌గా తీసుకోవాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆడబిడ్డలపై ఉండే వివక్షతను, హింసను, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నీరజ, న్యాయవాదులు రాజమల్లు, సునంద, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ జ్యోతివిశ్వకర్మ, జి.నాగస్రవంతి, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, రమాదేవి, చందర్‌రావు, రమేష్, ఉషారాణి, పారా లీగల్ వలంటీర్లు జి.రాజమణి, ఇమాం పాల్గొన్నారు.



# అటవీ రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- ఫారెస్టు డివిజనల్ అధికారి కోటేశ్వరరావు**

**జూలూరుపాడు, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**
అటవీ రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తగూడెం ఫారెస్టు డివిజనల్ అధికారి కోటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారి బుధవారం జూలూరుపాడు రేంజ్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశాన్ని ఏరానపరటు చేసి రేంజి పరిధిలో జరుగుతున్న ప్లాంటేషన్ నర్సరీ ఇతర అటవీ అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అటవీ జంతువులు రక్షణ, అటవీ రక్షణ, అభివృద్ధి తదితర అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి ప్రసాదరావు, డీఆర్‌వో లక్ష్మీ నర్సు, ధనలక్ష్మీ, మల్లయ్య, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు కిషన్, నరసింహారావు, రమీం, డి.కిషన్, రేఖ, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పల్లె గ్రామాల పేర్లను గుర్తించే బోర్డులు ఎక్కడ



**యాక్సిడెంట్లు అయిన మూలమలుపులు వద్ద ఎచ్చరిక బోర్డులు పెట్టని అదికారులు**

**ఒకగ్రామానికి వెళ్లవలిచిన ప్రయాణికులు వెరేగ్రామానికి వెళ్లిన పరిస్థితి**

**గ్రామాల పేర్ల బోర్డులు-ఎచ్చరిక బోర్డులు పెట్టకుండా ఆదిమరిచిన అదికారులు**

**ఆళ్లపల్లిఅక్టోబర్11ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలో అతి మారుమూల గిరిజన మండలమైన ఆళ్లపల్లిలో ఉన్న పల్లె గ్రాచాలను గుర్తుపట్టాలంటే ఆగ్రామానికి చేరుకునే ముందు గ్రామం పేరుతో బోర్డు ఉండాలి.ఇది పలానా గ్రామం అని తెలుస్తుంది. ఒక గ్రామం వెళ్ళెముందు గ్రామం మొదటలోనే గ్రామం పేరుతో బోర్డు నిర్మించబడి ఉంటుంది.కాని ఈమండలంలో ఉన్న గ్రామాల పేర్ల బోర్డులే లేవు గ్రామాలకు బోర్డులు లేక ఆదివాసి వృద్దులు ప్రజలు కొత్త ప్రయాణికులు బందువులు గ్రామాలకి వెళ్లాలంటే ఊరుపేరుతో ఉండే బోర్డులు లేకపోవడంతో అయోమయంలో పడవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కనీసం వాహనాలలో ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు పరిస్థితి అయితే చెప్పనక్కరలేదు ఒక గ్రామంలో దిగవల్సినవారు వేరే గ్రామంలో దిగుతున్నారు. ఈ ప్రజల బాద అదికారులకు ఎలా తెలుస్తుంది.ఇక కొత్త ప్రయాణికులైతే ఒం నమః శివాయో అంటే దీనికి అర్థం ఎందుకులే ఇక్కడ ఆదివాసి గిరిజన ప్రజలేగా ఇక్కడ ఎవరు పట్టించుకుంటారులే అని అదికారులు ఎంత నిర్లక్ష్యమో ఈ గ్రామాలను పరిశీలిస్తే అర్థమౌతుంది.ఆ విషయం ఇలా ఉండగా బీటి రోడ్డులు వేసి సంవత్సరాలు గడుస్తున్నా మూలమలుపులు వద్ద ఎచ్చరిక బోర్డులే కరువయాయి ఎచ్చరిక బోర్డులు లేక పదులసంఖ్యలో యాక్సిడెంట్లు జరిగి సనిపోయిన వారిలోయువకులే ఎక్కువగా ఉన్నారు.రాష్టంలో ప్రతి మండాలనికి డబుల్‌రోడ్లు ఉంటే మండంలం ఏర్పడి ఏడు సంవత్సరాలు కావస్తున్నా డబుల్ రోడ్డు లేదు ఉన్న ఈ సింగిల్ రోడ్డులో జిల్లా కేంద్రం నుండి మండలకేంద్రాని రావడానికి యాబై కిలో మీటర్లు ఉంటుంది కనీసం మూలమలుపులు వద్ద ఎచ్చరిక బోర్డులు లేక వచ్చి పోయో ప్రయానికులు అదికారులు ఉద్యోగులు బయబ్రాంతులకు గురి అవుతున్నారు.ఎచ్చరిక బోర్డులు లేని కారణంగా మూలమలుపు వద్ద ఎదురుగా వహనాలు తప్పించబోయి వహనాలు పడిన సందర్బాలు కూడ ఉన్నాయి.ఇకనైనా ఈ మండల ప్రజల ఆవేదనను పట్టించుకోని సంబదిత అదికారులు తక్షణమే గ్రామాల పేర్లబోర్డులు మూలమలుపుల వద్ద ఎచ్చరిక బోర్డలను ఎర్పాటు చేసేవిదంగా చూడాలని ఆదివాసి గిరజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఓపెన్ టెన్తు, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమావేశం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11 – ప్రభాతవార్త:**



తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి ఓపెన్ టెన్తు, ఇంటర్మీడిట్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతూయని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. పరీక్షల నిర్వహణ కోసం వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల చుంచుపల్లి, ఇంటర్ విద్యార్థుల కోసం సింగరేణి హైస్కూల్ కొత్తగూడెంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదవ తరగతిలో 209 మంది, ఇంటర్ పరీక్షలకు 137 మంది పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. పరీక్షలు పకడ్బందీ నిర్వహణ కోసం ప్రతీ సెంటర్‌లో సిట్టింగ్ స్క్వాడ్, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను, పోలీస్ బందోబస్తు, మెడికల్ సిబ్బంది, మంఇనీరు, టాయిలెట్లు, నిరంతరం కరెంట్ సరఫరా, ఫర్నీచర్ మొదలగు ఏర్పాటు చేయడమైందని అన్నారు. 144 సెక్షన్, జిరాక్సు సెంటర్లు మూసివేసేందుకు చర్యలు గైకొనబడిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వరచారీ, డీఐఈవో సులోచన, వైద్యశాఖ నుంచి డాక్టర్ ఎం.సుకృత, పోస్టల్ నుంచి రంజితకుమార్ చందర్, పోలీస్ శాఖ నుంచి డి.రామకృష్ణ, ఏసీజీఈ మాధవరావులు పాల్గొన్నారు.

# 16 నుంచి టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 11, ప్రభాతవార్త :

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం, హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 26వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు, అదే విధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారుల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్ అరుణ తెలిపారు. పరీక్షల నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించవలెనని, పరీక్షలకు సంబంధించి జిల్లా ప్రధాన కేంద్రంలో 10వ తరగతికి సంబంధించి ఒక పరీక్షా కేంద్రంను, ఇంటర్మీడియేట్‌కు సంబంధించి ఒక పరీక్షా కేంద్రంను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. 10వ తరగతికి పరీక్షలకు 414మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 448మంది హాజరవుతున్నారని, అభ్యర్థులను పరీక్షా కేంద్రంనకు పరీక్ష ప్రారంభానికి 10నిమిషాల ముందునుండి అనుమతించబడునని, పరీక్ష



ప్రారంభమైన తర్వాత పరీక్షా కేంద్రం నుండి ఏ అభ్యర్థిని కూడా పరీక్ష ముగిసే వరకు బయటకు అనుమతించబడునని తెలిపారు. పరీక్షా కేంద్రాలు అన్ని జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించుచున్నందున, జిల్లా నలుమూలల నుండి అభ్యర్థులు జిల్లా కేంద్రంనకు వచ్చుటకు టీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసుల సంఖ్యను పరీక్షా సమయంనకు అనుగుణంగా పెంచవలెనని, వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచవలెనని, విద్యుత్ శాఖ వారు పరీక్షా సమయంలో ఏ విధమైన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించకుండా చూడవలెనని, పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రంలు చుట్టు ప్రక్కల పరీక్షా సమయంలో ఏ విధమైన జిరాక్స్ సెంటర్లను తెరవకుండా అన్ని ఏర్పాట్లు చేయవలెనని, అదే విధంగా పరీక్షా కేంద్రంలోకి పరీక్షలకు సంబంధించిన అధికారులు, ఇన్విజిలేటర్స్, ఇతర సిబ్బంది, అభ్యర్థులు ఎవ్వరికి కూడా సెల్ ఫోన్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరములు తీసుకొని వెళ్ళకూడదని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి ఇ సోమశేఖర్‌శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి

**-ఆర్టీసీ ఖమ్మం ఆర్ఎం సిహెచ్.వెంకన్న**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికులు వారి సొంత ఊళ్లకు సులభంగా వెళ్లుటకు గాను ఖమ్మం రీజియన్‌లోని అన్ని డిపోల నుండి సుమారు 695 బస్సులు అదనంగా నడుపుటకు నిర్ణయించడం జరిగిందని, బస్సుల సంఖ్యను ట్రాఫిక్ రద్దీని బట్టి పెంచబడును అని ఆర్టీసీ ఖమ్మం ఆర్ఎం సిహెచ్.వెంకన్న తెలిపారు. ఈనెల 13 నుండి 23 వరకు, తిరుగు ప్రయాణం కొరకు ఈనెల 25 నుండి 29 వరకు ఈ ప్రత్యేక బస్సులు సాధారణ ఛార్జీతో మాత్రమే నడుపడును అని తెలిపారు. ఖమ్మం నుండి మణుగూరు, భద్రాచలం, సత్తుపల్లి, కొత్తగూడెం, మధిర, ఇల్లందు మొదలగు ప్రాంతాలకు బస్సులు ఎల్లవేళలా అందుబాటులో ఉండును అని అన్నారు. ప్రయాణికులు సుఖవంతంగా, సౌకర్యవంతంగా ప్రయాణం చేయుటకు గాను టీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ అన్ని ఏర్పాట్లు చేసిందని, కావున ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షితమైన, సౌకర్యవంతమైన, శుభప్రదమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించవలసిందిగా ప్రయాణికులను కోరారు.



## సెర్ప్ ఉద్యోగుల భవిష్యత్తుకు కార్యాచరణ

**- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి**
**- వర్తమాన కాలాల కమిటీ నియామకం**
**- ఉద్యోగుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక**
**- అధ్యక్షులుగా కట్టా సురేంద్రబాబు**

ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 11 :

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఉద్యోగుల భవిష్యత్తుకు కార్యాచరణ రూపొందించాలని ఖమ్మం జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంఘం ఏకగ్రీవంగా చర్చించుకొని నూతన ఎజెండా అంశాల మేరకు మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని కమిటీ కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. నగరంలో టిటిడిసి సమావేశ మందిరంలో జరిగిన ఉద్యోగ సంఘాల అభిప్రాయాల మేరకున్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వర్తమాన కాలాల కమిటీని నియమిస్తు నూతన ఉద్యోగుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నూతన కమిటీకి కట్టా సురేంద్రబాబు (ఎపియం కారేపల్లి, కామేపల్లి) ఉపాధ్యక్షులుగా పాలడుగు హరినారాయణ ( ఏన్కూరు) ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ శ్రీనివాస్‌రావు (తల్లాడ) ఉప కార్యదర్శిగా వల్లూరి కల్పన (ఐడిఓసి ఖమ్మం) కోశాధికారిగా ఆర్. తిరుమలరావు (చింతకాని) ప్రచార కార్యదర్శి గా బట్టు నాగపుల్లారావు (పెనుబల్లి) ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా డి. దరగయ్య, న్యాయ సలహాదారులుగా మాదాసు వెంకటరామారావు, పిడమర్తి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఖమ్మంజిల్లా ఎపియంలు ఎల్3, డిపియంలు ఎల్4 తో పాటు రాజేష్ , పద్మలత, అలివేలుమంగ, అశోకరాణి, కిరణ్ రాయ్, శారద, రాజు, సత్యవర్ధన్ పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-ప్రణాళికబద్ధంగా ప్రచారం నిర్వహించాలి**
**-మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :

ప్రతి ఒక్క కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు నిర్వహించిన మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రణాళిక బద్ధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి బూత్ ఇంచార్జి, కో–ఆర్డినేటర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. మూడో సారి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్



ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, వి.ప్రభాకర్‌రావు, కీసర శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి నవీన్, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, ఈరెల్లి అచ్చయ్య, ఎడ్ల శ్రీను, యూసఫ్ షరీఫ్, కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్ పాల్గొన్నారు.

### 9న రేగా నామినేషన్

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీల అభ్యర్థులు నామినేషన్ కోసం మంచి రోజులపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే వచ్చే నెల 9న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తనకు శనివారం సెంటిమెంట్ అని తొలుత 4 తేదీన నామినేషన్ దాఖలు చేస్తానని, ఆ తర్వాత 9న పెద్ద ఎత్తున సుమారు 40 వేల మందితో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మిక సమస్యలు పొందుపరచాలి

**చైర్మన్ శ్రీధర్ బాబుకు ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం వినతి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 70వేల మంది ఉద్యోగ కార్మిక సిబ్బంది సమస్యలు పొందుపర్చాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం, ఉపాధ్యక్షులు మందా వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబును ఏఐటియుసి మున్సిపల్ ఆర్మిక సంఘం రాష్ట్ర సమితి ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాదిమంది మున్సిపల్ కార్మికులు చాలిచాలని వేతనాలతో అర్ధాకలితో పనిచేస్తున్నారని పదేళ్ళు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పట్టించుకోలేదని పర్మనెంట్ చేయాలని, కనీస వేతనాలు పెంచాలని, అనేక మార్లు ఏఐటీయూసీ మున్సి పల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చర్లపల్లి రాములు పాల్గొన్నారు.

## మూడవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

**-భద్రాచలంలో ఈసారి తెలంగాణ జెండా ఎగురవేయాలి .. ఎంపీ కవిత**
**-భద్రాచలం అభివృద్ధి అనేది మీ చేతులలో ఉంది .. ఎమ్మెల్సీ తాత మధు**
**-బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి మూడవ సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అన్నారు. బుధవారం స్థానిక కేకే ఫంక్షన్ హాల్ నందు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంపీ మాలోతు కవిత, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ మరియు భద్రాచలం ఎన్నికల



ఇంచార్జి తాత మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ.. భద్రాచలంలో ఈసారి తెలంగాణ జెండా ఎగురవేయాలని డా.తెల్లం వెంకట్రావుని అసెంబ్లీకి పంపించి కెసిఆర్ మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు. తాత మధు మాట్లాడుతూ..ఈ సారి కెసిఆర్ హాట్రిక్ సాధించడం ఖాయమని, రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, భద్రాచలం అభివృద్ధి అనేది మీ చేతులలో ఉందని, ఎటువంటి అపోహాలకు తావివ్వకుండా డాక్టర్ తెల్లం వెంకట్రావుని గెలిపించుకుంటే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని, మండల సీనియర్ నాయకులు ఉద్యమ నాయకులు సిద్దులు, మండల అధ్యక్ష కార్య దర్శులు అరికెల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, మండల నాయకులు మహిళా నాయకురాలు గంగా భవాని, నాయకులు తాండ్ర రమణారావు, బొల్లి శెట్టి రంగారావు, మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, ఎండీ నవాబ్ పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పద్మశాలి భవన్ నందు కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో గులాబి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలికి నివాళులు అర్పించిన అంగన్‌వాడీ టీచర్లు

**అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.**



మల్లెలమడుగు సెక్టారు పరిధిలోని గరిఒడ్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేసిన పూసం కాంతమ్మ(65)బుధవారం పక్షవాతంతో మృతిచెందింది. సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు మృతురాలి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తంచేసిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార ్యదర్శి రెడ్డి అరుణ,రాష్ట్ర కార్యదర్శి కోరెం శ్రీలత,అంగన్‌వాడీ టీచర్లు సుమతి, చిట్టి, వెంకటరమణ, రమణ, పద్మ, సుగుణ, నాగలక్ష్మి ఉన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం

**అశ్వాపురం,అక్టోబర్11,ప్రభాతవార్త.**



బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశం నేడు గురువారం ఉదయం 10గంటలకు మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వవిప్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరవుతున్నందున పార్టీ మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కరకగూడెం,ప్రభాతవార్త:**



పినపాక నియోజకవర్గం కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ఇక్బాల్ హుస్సేన్ ఆద్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ సభ్యులు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ చందా సంతోష్‌కుమార్ హాజరై పార్టీలో చేరినవారిని కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్‌పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పినపాకలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయం సాదించనున్నారని,కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణంతోపాటు. గృహఅవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తుందనారు, ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేయడంతోపాటు రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటుధరను కల్పించే బాధ్యత. కాంగ్రెస్‌పార్టీ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 :**



మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాకూబ్ షరీఫ్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, ముత్తశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**దేవరుప్పుల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మండలంలోని పెద్ద మడూరు గ్రామం నుంచి గ్రామపార్టీ అధ్యక్షుడు రుద్రోజు పురుషోత్తం చారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్ పార్టీలోకి పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో బుధవారం హైదరాబాద్ రేవంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బోనగిరి పరుశరాములు, మడూరి శ్రీను, మామిళ్లరవి, మామిళ్ల మల్లేశ్, సౌడమైన చంద్రయ్య, కలవల భిక్షపతి, చిక్కుల యాకన్న, చిక్కులరవి, కారుపోతుల జగత్, గణిపాక రామచంద్రం, బెజగం కుమార్ చేరారు. వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, రమేష్, యాదగిరి, బుగ్గయన, సోమన్న, నల్లశ్రీరాములు, వంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరుమృతి

**చిల్పూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం వంగాలపల్లి బస్టాండ్ వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పబోజు ఉపేందర్(40) ధర్మారం నుంచి కరుణాపురం వైపు షైన్ బైక్‌పై వస్తుండగా ఎదురుగా గ్లామర్ బైక్ పై రంగనాయకుల శ్రీనివాస్‌రెడ్డి (45) పెద్దపెండ్యాల గ్రామంవైపు వేగంగా వెళ్లుతుండగా వంగాలపల్లి స్టేజీవద్ద కరుణాపురం నుంచి ఇతరు ధర్మాపురం నుంచి కరుణాపురం వైపు వసునతన్న వంగాలపల్లి గ్రామం దాటుతున్న క్రమంలో కరుణాపురం వైపునుంచి ధర్మాపురం వైపు వస్తున్న ఉపేందర్ ఇద్దరి వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఉపేందర్‌ను ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందాడని ఎస్ఐ తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్‌లో ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డ సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ జె.వెంగళ్‌రావు, తొర్రూరు మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ సరుకుంటి గజానంద్, అమ్మపురం ఎంపీటీసీ2 విక్రమ్‌రెడ్డి, అడ్డూరి రవీందర్‌రావు, పేటి యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, బొమ్మెర దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటచారి, యాదవసంఘం నాయకుడు చిన్న కుమార్ యాదవ్ కాంగ్రెస్‌లో చేరారు.

## జిల్లా ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా కుమార్

**పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :** జనగామ జిల్లా ఎలక్ట్రిషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కుమార్‌ను, అదేవిధంగా సోషల్‌మీడియా ఆర్గనైజర్ జిల్లా కన్వీనర్‌గా మండలకేంద్రానికిచెందిన గాదెపాక కిరణ్‌ను ఎన్నుకున్నారు. బుధవారం మండలకేంద్రంలో జిల్లా ఎలక్ట్రిషియన్, ప్లంబర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడుగా బైరుబాబు, ఉపాధ్యక్షులుగా ప్రసాద్‌బాబు, సింగ నాగరాజు, ధర్మేందర్‌స్వామి, సహాయ కార్యదర్శిగా వసంత్‌కుమార్, శ్రీను, ఎండి.రాజ్‌మహ్మద్, సలహాదారులుగా సల్మాన్ దేవగిరి, అనిల్, సోమయ్య, రమేష్, పసునూరి సురేష్ కూరపాటి శ్రీకాంత్, బత్తుల శ్రీను, సభ్యులుగా కుమారన, వివేక్, శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పర్యవేక్షణ

### సిఐ శివప్రసాద్

**పినపాక, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ఎన్నికల నియామవళిలో భాగంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పటిష్ట పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని ఇబయ్యారం సిఐ శివ ప్రసాద్ తెలిపారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ముమ్మరంగా వాహన తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ఏదైనా సమస్య వస్తే సమీపంలోని పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లుకు అనుమతి లేదన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. 50వేల పైగా నగదు తీసుకెళ్లుతుంటే అటువంటి వారు ఖచ్చితంగా నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉండాలన్నారు.

## ఎరువుల దుకాణంలో తనిఖీలు

**పినపాక, అక్టోబర్ 11, ప్రభాతవార్త** మండల వ్యవసాయాధికారల ఆధ్వర్యంలో బుధవారం ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. రైతులకు నాసిరకం,నకిలీ ఎరువులు, మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఫిజికల్ స్టాక్ ఆన్‌లైన్ డిబిటి స్టాక్‌ను పోల్చి పరిశీలించారు. ఆన్‌లైన్ స్టాక్‌కు ఫిజికల్ స్టాక్‌కు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని డీలర్లకు సూచించారు. ఉద్దేశపూర్వంగా ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు విక్రయించిన ఉత్పత్తులకు బిల్లులు ఇవ్వాలన్నారు.






# ఇల్లెందులో భారాస గెలుపు చారిత్రాత్మకం కానుంది

## -నవంబర్ 1న ఇల్లెందులో సీఎం బహిరంగ సభ:ఎమ్మెల్యే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికల్లో భారస గెలుపు ఇల్లెందులో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బాగంగా నవంబర్ 1వ తేదీన ఇల్లెందులో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు కార్యచరణను రూపొందిస్తున్నట్లు అందులో బాగంగానే సభాస్థలిని పరిశీలించామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, తాండాల నుంచి లక్ష వరకు జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ చూపిన చొరవ మరువలేనిదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, మురుగుకాలువలు, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. స్వయంగా మంత్రి కేటీఆర్ ఇల్లెందు మున్సిపాలిటీని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు రోల్‌మోడల్‌గా తీసుకోవాలని పదే పదే చెబుతున్నారని అందుకు కారణం ఇల్లెందు పాలకవర్గం కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రజల చిరకాల కోరికైన బస్‌డిపోను సాధించుకున్నామని, పోడు భూములకు పట్టాలిచ్చి పోడురైతులకు అండగా నిలిచామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు చేరిందని ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవేనన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని వాగ్దానాలిచ్చిన ప్రజలు నమ్మెపరిస్థితుల్లో లేరని అన్నారు. ఈ నెల 15వ తేదీన రాష్ట్రంలోని భారస అభ్యర్థులతో సీఎం కేసీఆర్ సమావేశం కానున్నారని అదే రోజు భారస మేనిఫెస్టో విడుదల కానుందని ముఖ్యమంత్రి విడుదల చేయనున్న ఎన్నికల మేనిఫెస్టోతో ప్రతిపక్షాల నోటి నుంచి మాటకూడా రాదని తేల్చిచెప్పారు. కుటుంబంలో కలహాలు అనేవి సహజమని అదే విధంగా పార్టీలో అసమ్మతి అనేది చిన్నవిషయమేనని గురువారం సాయంత్రంలోపు అది సద్దుమనుగుతుందని అన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ఇల్లెందులో హరిప్రియ గెలుపు నల్లేరుమీద నడకేనన్నారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న సభకు ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ మండల, పట్టణ కమిటీ అధ్యక్షులు, ఎంపీపీలు, జట్పీటీసీలు పాల్గొన్నారు.





# దసరా ఉత్సవాలు జమ్మి,ఫారెస్టు గ్రౌండ్‌లోనే నిర్వహిస్తా

## -మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ మడత

ఇల్లెందు టౌన్ ,ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందులో దసరా ఉత్సవాలను జమ్మి(మిషన్ స్కూల్‌గ్రౌండ్), ఫారెస్టు స్కూల్ గ్రౌండ్‌లోనే నిర్వహించి తీరుతామని ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మడత వెంకట్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా జమ్మి, ఫారెస్టు స్కూల్ గ్రౌండ్‌లో వేడుకలను కన్నుల పండువగా నిర్వహించుకుంటున్నామని గడిచిన కొన్ని సంవత్సరాలుగా దసరా వేడుకలను జమ్మి, ఫారెస్టు స్కూల్‌లో నిర్వహింకోకపోవడం వల్ల పండుగ కలతప్పిందన్నారు. అందులో బాగంగానే జమ్మి, ఫారెస్టు స్కూల్‌లలో వేడుకలను జరుపుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతు రాష్ట్ర ముఖ్యమంత్రి, కేసీఆర్‌కు, పురపాలక మాత్యులు కటీఆర్, ఆరోగ్యశాఖా మాత్యులు హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ తోపా సంబందిత శాఖల అధికారులకు వినతి పత్రాలను అంజేసినట్లు తెలిపారు. ఇల్లెందులో దసరా ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని మిషన్ స్కూల్ గ్రౌండ్‌లో జమ్మి పూజ, వివిధ వార్డుల నుంచి వచ్చే దేవులతో కొలువుదీరిన పావళ్లను తిలకిస్తూ ప్రజలు తన్మయత్వం పొందుతారని అన్నారు. మరో పక్క ఫారెస్టు గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రావణ వద కార్యక్రమం ఉంటుందని ఈ వేడుకలను తిలకించేందుకు లక్షకు పైచిలుకు ప్రజలు హాజరవుతారని ఇటువంటి వేడుకలను నిర్వహించుకునేందుకు జమ్మి, ఫారెస్టు గ్రౌండ్‌లను కేటాయించాలని కోరారు. వేడుకలు ఇక్కడే జరిగే విధంగా శాయశక్తులా కృషి చేస్తానని సాధించి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.



# బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యం



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: భారత దేశంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అందరం ముందుకు సాగాలని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా పారాలీగల్ వాలంటీర్ సతీశ్‌ఖండేల్‌వాల్ పాఠశాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్యవివాహిత రహిత భారతదేశం నిర్మించుటకై ప్రతిజ్ఞనను బాలికలతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహల వల్ల వచ్చే ఇబ్బందులను ఈ సందర్భంగా విద్యార్థినులకు వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనకై తల్లిదండ్రులకు చదువుకునే విద్యార్థులు వివరించాలని తెలిపారు. బాల్య వివాహాలను జరపడం వల్ల వారి తల్లిదండ్రులు చట్టరీత్యా శిక్షించబడతారని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు చుట్టుపక్కల వారికి సైతం బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన కల్పించాలని సూచించారు.

# సీసీఐ ద్వార పత్తి అమ్ముకోవాలి : మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్11,ప్రభాతవార్త: రైతులు వారి పండించిన పత్తిని సీసీఐ ద్వార అమ్ముకోవాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పి నిర్మల రైతులకు విజ్ఞప్తి చేశారు. సందర్భంగ అమె మాట్లాడుతూ,ఈ ఏడాది సీసీఐ పత్తి కొనుగోలు విషయంలో కొన్ని నియమనిబంధనలు పెట్టిందన్నారు.ఏ రైతు అయితే పత్తిని పండించారోఆ రైతు వారికి పంబందించిన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు,బ్యాంక్ బుక్,సెల్ నంబర్‌లను పత్తి అమ్మె సీసీఐ వద్దకు తీసుకోని రావాలన్నారు.ఏ రైతు ఎన్ని ఎకరాల్లో ఎంత పత్తి పండించేది ఇప్పటికే వ్యవసాయశాఖ నుంచి వివరాలు తీసుకోవటం జరిగిందన్నారు.తప్పని సరిగ రైతు మాత్రమేఅమ్ముకం కేంద్రవద్దకు రావాలన్నారు.ఇదిఇలా ఉండగ నాణ్యత కలిగిన పత్తికి క్వింటాకు రూ.7020 చెల్లించటం జరుతుందన్నారు.తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండాలన్నారు.ఇలా ఉన్న పత్తికి సరిపడ ధరను చెల్లిస్తారన్నారు.ఈ అవకాశాన్ని రైతు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా వర్తింప చేయాలి

ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్11, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో పనివేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంస్థకు వచ్చిన లాభాల వాటాను పర్మినేట్ కార్మికుల వర్తించి నట్లుగా కాంట్రాక్టు కార్మికులకు సైతంవర్తింప చేయాలని ఇఫ్టూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీను యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగఅయన మాట్లాడుతూ,సంస్థకు వచ్చిన లాభాల వాటలో పర్మినెట్ కార్మికులకు 32శాతం చెల్లించటం జరిగిందని,సంస్థ లాభాల కోసం పర్మినేట్ కార్మికులతోపాటుతాము సమానంగ పనిచేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికై కనీస వేతనం చట్టం అమలు కాక వెట్టిచాకిరి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్,సాయి,లక్ష్మన్,శ్రీనివాస్,రాములు తదితరులు పాల్గొన్నారు.



# డిస్మిస్ కార్మికులకు చివరి అవకాశం :జీఎం జాన్ ఆనంద్

ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్11, ప్రభాతవార్త: విధులకు గైరు హాజరై డిస్మిస్ అయిన కార్మికులకు సింగరేణి యాజమాన్యం చివరి అవకాశం కలిపించినున్నట్లు ఈ అవకాశాన్ని సదరు బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఈ మేరకు బుధవారం మాట్లాడుతూ,2019-2022 మధ్యకాలంలో అనధికారికంగ విధులకు గైరుహాజరైన ధరకాస్తుచేసుకో వాలన్నారు. నియమక నిబంధనల ప్రకారం బదిలీ వర్కర్ క్యాటగిరి-1 ఇవ్వన్నుట్లు తెలిపారు.అయితే డిస్మిస్ అయిన కార్మికుల వయసు 2023 ఏప్రిల్ నాటికి 46 సంవత్సరాలు దాట వద్దన్నారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో కచ్చితంగా సదరు కార్మికుడు రెండు సంవత్సరాలు 100 మస్టర్లు చేసి ఉండాలన్నారు.ఈ అర్హత ఉన్నవారు,బదిలీ వర్కర్‌గా క్యాటగిరి 1 ఉద్యోగంకోసం ధరకాస్తు చేసుకోవడంతో పాటు,మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాలన్నారు.సదరు కార్మికులు ఈ నెల 30లోగా ధరకాస్తు చేసుకోవాలన్నారు.



# దోర్నకల్‌లో చండీయాగం

కురవి, ఆక్టోబర్11, ప్రభాతవార్త: దోర్నకల్‌నియోజకవర్గంలో ప్రజారంజకమైన పాలన రావాలని చండియాగం నిర్వహించినట్లు టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్‌చైర్మన్ మాలోతు నెహ్రూనాయక్ అన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# జిల్లా జడ్జి ఆధ్వర్యంలో అండర్ ట్రయల్ ప్రిసనర్స్ కమిటీ సమావేశం

మహబూబాబాద్, అక్టోబర్11, ప్రభాతవార్త: మహబూబాబాద్‌జిల్లా కోర్టు సముదాయంలో ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ ఆధ్వర్యంలోబుధవారం అండర్ ట్రయల్ ప్రిసనర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కువకాలం జైలులో ఉన్న ఖైదీలలో విడుదలకు అర్హులైన వారి కేసులు వివారించి ఏ విధంగా విడుదల చేయా లనే ఉద్దేశ్యంతో అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కమిటీకి జిల్లా జడ్జి చైర్మన్‌గా వ్యవహరించగా సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ అథారిటీగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, సురేష్, సభ్యులుగా సబ్‌జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు ఉన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, క్రైమ్ బ్యూరో సి.ఐ. శ్రీనివాస్, లైజన్ అధికారి ఎస్.ఐ వెంకటాచారిలు పాల్గొన్నారు.

# దోర్నకల్ టికెట్ భూపాల్‌నాయక్‌కు ఇవ్వాలి

కురవి, అక్టోబర్11, ప్రభాతవార్త: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దోర్నకల్‌లో కాంగ్రెస్‌పార్టీ గెలవాలంటే అది భూపాల్‌నాయక్‌కు టికెట్ ఇస్తేనే సాధ్యమవుతుందని మండల ఇంచార్జ్ గుగులోత్ భీమానాయక్ అన్నారు. బుధవారం స్థానిక కిసాన్ పరివార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా దోర్నకల్ నియోజకవర్గం వెనుకబడి ఉందని అన్నారు. భూపాల్‌నాయక్ దోర్నకల్ అభివృద్ధికి కంకణం కట్టుకున్నాడన్నారు. పంచ సూత్రాలతో భూపాల్‌నాయక్ వస్తున్నాడని అతనికి టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తే మునుపెన్నడూ లేనివిధంగా దోర్నకల్‌లో అభివృద్ధి చేసి చూపిస్తాడని తెలిపారు. అనంతరం పంచసూత్రాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విష్ణు, మంగిలాల్‌నాయక్, సోమాజి, మంగిలాల్, భగత్‌సింగ్ నాయక్, అబ్దుల్, రమేష్, తరుణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు 2023 పురస్కరించుకొని ఎన్నికల షెడ్యూల్ విడుదల కాబడిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో బుధవారం అధికారులతో నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు గాను సంబంధిత అధికారులకు వారి యొక్క విధుల గురించి కూలంకుషంగా





చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించిఇన బ్యానర్లు, ఫ్లెక్సిలు, పోస్టర్లు ఉన్నా తొలగించాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఆంధ్రా సరిహద్దులో ఉన్నది కాబట్టి చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతీ ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఏ వ్యక్తి అయిన రూ.50లకు మించి నగదు ఉంటే వాటికి ఎటువంటి ఆధారాలు లేకుంటే జప్తు చేయడం జరుగుతుందని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి, పాల్వంచ డిఎస్పీ ఎస్ వెంకటేష్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, నోడల్ అదికారులు, సెక్టార్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీ కాదు

## సింగరేణి బాధితులను ఆదుకుంటాం

## కేంద్ర మంత్రి బిఎల్. వర్మ



సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నట్లుగా ఆ పార్టీకి జాతీయ పార్టీ గుర్తింపు లేదని, వాళ్ల అనుకుంటే సరిపోదని, కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖా మంత్రి బిఎల్. వర్మ అన్నారు. సత్తుపల్లిలోని ఓపెన్ కాస్టు గనుల వల్ల బాంబ్ బ్లాస్టింగ్‌లతో దెబ్బతింటున్నటువంటి పట్టణం లోని ఎన్టీఆర్ నగర్ కాలనీలోని బాధితులను బుధవారం స్థానిక నాయకులతో కలిసి మంత్రి వర్మ పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా నడుస్తుందని, ఆ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని, వచ్చేది తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల ఇబ్బందులు పడుతున్నటువంటి ఎన్టీఆర్ నగర్ కాలని, వెంగళరావునగర్; రేజర్ల తదితర గ్రామాలకు చెందిన బాధితుల సమస్యలను సంబంధిత బొగ్గు గనుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్యలను ఢిల్లీలోనే పరిష్కారం చేస్తానని వర్మ బాధితులకు హామీ ఇచ్చారు. సింగరేణికి సంబంధించిన కోట్లాది రూపాయల నిధులు (బిఎంఎఫ్) దారి మళ్లిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన తీరు దారుణంగా ఉందని, కేంద్రం విడుదల చేసేటువంటి పథకాల నిధులు రాష్ట్రంలో వేరే పథకాలకు మళ్లించుకొని సీఎం కేసీఆర్ ఆనందపడుతున్నాడని, ఈ విధానానికి ప్రజలు స్వస్తి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నిశ్శబ్ద విప్లవంగా కొనసాగుతుందని, వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో పగ్గాలు చేపడతామని బీఎల్. వర్మ ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆపార్టీ జిల్లా అ ధ్యక్షులు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి త్రిలోకేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి ఉమా రాణి, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ బి. వీరరాజు, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ నాయక్, నున్నా రవి, నాయుడు రాఘవరావు, మిత్ర, మండల పార్టీ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పార్టీ నాయకులు మట్టా ప్రసాద్, నాగస్వామి, కొర్సా రాంబాబు, జొన్నలగడ్డ నరేష్ తదితరుల పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్ పథకాలు : చైర్మన్



సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వీధిలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టినటువంటి పథకాలను గడపగడకు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. పట్టణంలోని రెండవ వార్డు అయిన రామాచారి వీధిలో గడపగడపకు వారు ప్రచారం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మున్సిపాలిలో చేసిన వివిధ అభివృద్ధి పనులను వారు వివరిస్తూ రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని చైర్మన్ మహేష్ ప్రజలను కోరారు. పట్టణంలో ఎమ్మెల్యే సండ్ర సహకారంతో రూ. 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మరిన్ని పనులు ప్రగతిలో నడుస్తున్నాయని, అవి కూడా పూర్తవుతాయని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు ప్రవీణ్, రఘు, చాంద్‌పాషా, ఆపార్టీ నాయకులు మాధురి మధు, తదితరులున్నారు.

# కుల గణన చేయాలి-మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి

మోత్కూర్ ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఆధ్వర్యంలో జరిగిన మోత్కూర్, గుండాల, ఆత్మకూర్(ఎ), అడ్డగూడూర్ మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ల అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఉన్న బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ అవసరాల కోసం తప్ప దేశ ప్రజలను కాపాడే దిశగా పని చేయడం లేదని విమర్శించారు. దేశ వ్యాప్తంగా కుల గణన జరగకుండా, కులాలకు సీట్లు కేటాయించకుండా, మహిళ రిజర్వేషన్ల ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకుండా ప్రచార ఆర్భాటం కోసం బిల్లుకు ఆమోదించారు. తప్ప అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, రాచకొండ రాములమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎం




అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి హరిత బుధవారం కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. అశ్వారావుపేట, పేటమాలపల్లి ప్రాథమిక పాఠశాలలు, ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆమె పాఠశాల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ప్రతీ రోజు హాజరు నమోదు చేయాలని, సిసిఇసైట్‌లో విద్యార్థుల మార్కులను నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమగ్ర మూల్యాంకనం పరీక్షలు పూర్తయిన వెంటనే ప్రశ్నాపత్రాలను దిద్ది ప్రగతి నివేదికలలో మార్కులు నమోదు చేయాలని, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సిద్దాంతపు ప్రభాకరాచార్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంకంపాలెం పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ బాలికల పాఠశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుండి పాఠశాలలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 రోజుల పాటు సెలవు ప్రకటించిన నేపథ్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు కలిసి ఈ బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ నృత్యాలు చేస్తూ ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తోలెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, శ్యామల, వెంకట రమణ, రామకృష్ణ, కాంతమ్మ, కృష్ణ ప్రసాద్, సురేష్, అనూష, దేవి, రజిని, లత, సత్యవతి, సరస్వతి, నాగమణి, కుమారి పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంచార్జి ఠాక్రేని కలిసిన డా. మట్టా

సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేని మరియు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిలను హైదరాబాదులో మాజీ మంత్రి కేంద్ర మంత్రి రేణుకా చౌదరి నివాసంలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని మాణిక్‌రావు ఠాక్రేకు డా. మట్టా దయానంద్ వివరించారు.

## బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్

తుర్కపల్లి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇరగదిద్ద కర్ణాకర్‌ను నియమిస్తున్నట్లు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, తుర్కపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ రాశాల ఐలేష్ యాదవ్ పాల్గొన్నారు.

# సిబ్బంది సహకారంతో బోరు మరమ్మత్తు పనులు

### రూ. 25వేలు వితరణతో నీటి సరఫరా పునరుద్ధరణ



కారేపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :

ఎవరో వస్తారని... ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుండా తమ విద్యార్థుల సమస్యలను తామే పరిష్కరించుకుంటామని ముందుకు వచ్చి బోధన బోధన సిబ్బంది చేయి చెయి కలిపి విద్యార్థుల నీటి సమస్యను పరిష్కరించిన వైనమిది. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల రెగ్యులర్ అయిన 8మంది అధ్యాపకుల ఆర్థిక సహాయంతో బోర్‌వెల్ మోటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చామని కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం తెలిపారు. ఈసందర్భంగా జూనియర్ కళాశాల వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ..... మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొంతకాలంగా బోర్‌వెల్ మోటర్ పనిచేయకపోవడంతో విద్యార్థులకు మంచినీరు, వాడుక నీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. పలుమార్లు మండల అధికారులకు నీటి సమస్యను తెలిపినా కళాశాలకు నిధులు లేకపోవడంతో సమస్యను పరిష్కరించలేక పోయారన్నారు. విద్యార్థులకు మంచినీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తమ తోటి ఉపాధ్యాయులు ముందుకు వచ్చి తమ వంతు రూ. 25వేలు ఆర్థిక సహాయం చేయడంతో బోర్‌వెల్ పునరుద్ధరించి, వాడుకలోకి తీసుకురావడం జరిగిందన్నారు. గొప్ప మనస్సుతో ముందుకు వచ్చి విద్యార్థుల మంచినీటి సమస్యలను తీర్చిన బోధన, బోధనేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ సింహాచలం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ మోహన్, అధ్యాపకులు మల్లిక, జయప్రకాశ్, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారథి, రమ, లక్ష్మీనారాయణ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ పరిధిలో ముగిసిన బూత్ కమిటీ ఏర్పాటు



వైరా,అక్టోబర్11,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలురుపాడు మండలాల బూత్ కమిటీలు ఏర్పాటు పార్టీ ఆదేశాల మేరకు పూర్తి చేశారు. ఖమ్మంలో వైరా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ నివాసంలో మండలాల వారీగా బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రాములునాయక్ సూచనలతో నియోజకవర్గంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిఒక్కరూ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోయి కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు పోవాలన్నారు. రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపి నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జరిగిన అన్ని మండలాల బూత్ కమిటీల ఏర్పాటు పర్యవేక్షణ పూర్తి చేయడం జరిగిందని, బూత్ కమిటీ సభ్యులందరూ ఆయా బూత్‌ల పరిధిలో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా సమరశంఖం పూరిద్దాం

### కార్యకర్తలు, నాయకులతో శపథం చేయించిన మదన్‌లాల్



కొణిజర్ల,అక్టోబర్11,ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్‌ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ శపథం చేయించారు. నాయకుల మధ్య కార్యకర్తల మధ్య ఏమైనా చిన్న చిన్న



అభిప్రాయ బేధాలు సమస్యలు ఉంటే తాను చూసుకుంటానని ఆయన పేర్కొనానరు. కొణిజర్ల మండల ముఖ్య కార్యకర్తల బూత్ లెవెల్ కమిటీ సమావేశంలో పార్టీ శ్రేణులకు, నాయకులకు అభ్యర్థి మదన్‌లాల్ బుధవారం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని, మరింత కష్టపడి రాబోయే రోజుల్లో పార్టీని ఎప్పటిలాగే పార్టీని అగ్ర భాగాన నిలబెట్టేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొణిజర్ల మండల సమావేశం వైరా అభ్యర్థి బానోతు మదన్‌లాల్ ఇంటి వదనద జరిగింది. తాను కార్యకర్తలందరికీ అండగా ఉంటానని, ఇంటి తలుపులు ఎప్పుడూ మీ కోసం తెరిచే ఉంటాయని, అందరం సమైక్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లి విజయంధంథంబి మోగిద్దామని అన్నారు. మా బావ రాములునాయక్‌తో కలిసికట్టుగా ముందుకు సాగి తిరుగులేని ఆధిక్యంతో గెలిపించుకుందాం అని అన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్, బిజెపిలను నమ్మవద్దని, వారు చెప్పే గ్యారంటీలకు వారంటీ లేదని, వారు పాలించే రాష్ట్రాల్లో ఎక్కడా వాటిని అమలు చేయడం లేదన్నారు. వారు ఓట్ల కోసం మాయ మోసపు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గతంలో రైతు ఆత్మహత్యలు జరిగాయని, సంక్షేమమే లేకుండా ప్రజలు అష్టకష్టాలు పడ్డారని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికల్లో వైరా నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థి అద్భుత మెజారిటీతో గెలిపించుకొని వైరాలో గులాబి జెండా రెపరెపలాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు



వై. చిరంజీవి, ఏలూరు శ్రీనివాసరావు,జెడ్పిటిసి పోట్ల కవిత, జిల్లా బిఆర్‌ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు, బోడపోతుల బాబు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, దేరంగుల బ్రహ్మం, పాముల వెంకటేశ్వర్లు, జడల మల్లేష్, కిలారి కిరణ్, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి భూక్యా నరసింహానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొప్పర్ల బిక్షం, ధరావత్ బాబు, నాయకులు దొడ్డపనేని రామారావు, తాళ్ళూరు చిన్న పుల్లయ్య, చల్లగుండ్ల రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాన్‌సింగ్, నీలాప్రకాష్, రాంబాబు, కాంతమ్మ, నాగేశ్వరరావు, బాలాజి, రోషన్‌బేగ్, బుర్రా ప్రసాద్, రాందాస్, బాషా, ఎంపిటిసిలు పార్టీ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




### యువత ఉద్యోగాల కల్పనలో విఫలమైన ప్రభుత్వం



కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని న్యూడెమోక్రసీ ప్రజాపంథా నాయకులు గుగులోతు తేజానాయక్ అన్నారు. సింగరేణి మండలం పోలంపల్లిలో బుధవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కొట్లాట తెచ్చుకున్న తెలంగాణలో యువకులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో తెలంగాణ సర్కార్ విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల మంది యువకులు ఉద్యోగ అర్హత కలిగి ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ తెలంగాణ సర్కార్ "నిమ్మకు నిరేత్తినట్లు" ఉందన్నారు. త్వరలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులను ఈ విషయాలపై ప్రశ్నించాలని, వారు కోరారు. ప్రగతి శీల యువజన సంఘం 8వ రాష్ట్ర మహాసభలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 12/13/ భారి ఎత్తున ప్రదర్శన జరుగుతున్నది. అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపారావు, రాము, వీరన్న, బాసింగ్ పాల్గొన్నారు.

### సింగరేణి ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలు ప్రారంభం

కారేపల్లి,అక్టోబర్ 11, ప్రభాతవార్త :



కారేపల్లి మండలంలోని పలు రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణించే సింగరేణి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఎట్టకేలకు బుధవారం నుండి ప్రారంభమైయ్యాయి. ఉదయం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ద్వారా కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు, గాంధీనగరం, కారేపల్లి గేటు కారేపల్లి స్టేషన్ల ద్వారా ఈ రైలు నడుసునంది. కారేపల్లి రైల్వే స్టేషన్‌కు ఉదయం 7గంటలకు చేరుకుంటుంది. కరోనా సమయంలో ఈ రైలు రద్దు కావడంతో ఈ ప్రాంత ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత కొన్నాళ్ళపాటు ఈ ఎక్స్‌ప్రెస్ రైలు నడిచినా ఇటీవల కాలంలో సిర్పూర్, కాగజ్‌నగర్, వరంగల్ మధ్య రైల్వే లైన్ మరమ్మత్తులు చేపట్టడంతో కొన్నాళ్ళపాటు రైలును రద్దు చేశారు. లైన్ మరమ్మత్తులు పూర్తి కావడంతో బుధవారం నుండి సింగరేణి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కావడంతో ఈ ప్రాంత ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కేరళలో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు పొందిన వైరా మండల వాసి



వైరా,అక్టోబర్11,ప్రభాతవార్త:

కేరళ అలెప్పిలో అక్టోబర్8,9,10 తేదీల్లో జరిగిన హుసేన్‌ఖాన్ 6వ జాతీయ స్థాయి ఫొటోగ్రాఫి వర్క్‌షాపులో బెస్ట్ ఫొటోగ్రాఫర్ బహుమతిని ఫ్యాకల్టీ హుసేన్‌ఖాన్ చేతుల మీదుగా వైరా మండల ఫొటోగ్రాఫర్ పొందడం చాలా సంతోషంగా ఉందని వైరా ఫొటోగ్రాఫర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్స్ మండలోజు శ్రీనివాస్, ఎలుగోటి వెంకట్, తూర్పాటి సత్యనారాయణ, ఇరుకుల్ల వీరేశం, సూర్యప్రకాశ్, కొమ్మూరి శ్రీనివాస్, ఫొటోగ్రాఫి మిత్రులు పాల్గొన్నారు.

# మండలంలో గ్రామ గ్రామాన సండ్రకు నీరాజనాలు

## - అభివృద్ధి పనులకు కృతజ్ఞతగా పూల వర్షం..- మళ్ళీ మీరే రావాలంటూ జయ జయధ్వానాలు...







పెనుబల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటన పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య కోలాహాలంగా జరిగింది. మండల పరిధిలోని ముత్తగూడెం, కెఎం. బంజర్, ఎల్ఎస్. బంజర్, గణేష్‌పాడు, సూరయ్య బంజర్ తండా, అగ్రహారం గ్రామాల్లో బుధవారం జరిగిన సండ్ర పర్యటనల్లో వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని మేళతాళాలతో, హారతులిస్తూ గ్రామంలోని స్వాగతం పలికారు. మండల పరిధిలోని కందిమళ్ళ వారి బంజర్, ఎల్ఎస్ బంజర్ గ్రామాల మధ్య లంకాసాగర్ అలుగు వాగు మీద బ్రిడ్జి లేక ఎన్నో ఏళ్ళుగా ప్రజలు నానా అవస్థలు పడుతుంటే సండ్ర చొరవతో వాగు మీద బ్రిడ్జి రెండు గ్రామాల మధ్య బిటి రోడ్డు నిర్మించడంతో ఎల్ఎస్ బంజర్, కందిమళ్ళ వారి బంజర గ్రామాల ప్రజలు బుధవారం సండ్రకు కృతజ్ఞతగా మేళతాళాలతో, బ్రతుకమ్మలతో, కోలాటాలతో స్వాగతం పలికి కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. రెండు గ్రామాల మధ్య బ్రిడ్జికి సండ్ర వారధి అంటూ జై కొట్టారు.

అనంతరం జరిగిన సభలో సండ్ర మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా ప్రజల అవసరాలను సమస్యలను తీర్చడమే తమ ముఖ్య ఉద్దేశంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించిన అవకాశంతో సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను తీర్చటంలో తన వంతు కృషిచేశానని, భవిష్యత్తులో ఇంకా మిగిలి ఉన్న సమస్యలు తీర్చటం కోసం శక్తి వంఛన లేకుండా పనిచేస్తానని అన్నారు. తిరిగి రాబోయే ఎన్నికల్లో నాల్గవసారి నాకు అవకాశం ఇవ్వడం ద్వారా రైతుపక్షపాతి, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అనంతరం సూరయ్య బంజర్ తండాలో జరిగిన కార్యక్రమంలో బంజారా మహిళలు పెద్ద ఎత్తున హాజరై సండ్రకు బంజార నృత్యాలతో ఎదురేగి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. గ్రామంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మరొక సారి దీవించాలంటూ ప్రజలను కోరారు. అనంతరం పాత అగ్రహారం గ్రామంలో ఎమ్మెల్యే సండ్రకు గ్రామ ప్రజలు, గిరిజనులు ఘన స్వాగతం పలికారు. ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని మండల కేంద్రం నుండి తమ గ్రామానికి కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసినందుకు పూలవర్షం కురిపిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమరిన వెంకటేశ్వరరావు, కారాయిగూడెం సొసైటి అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, చీకటి రామారావు, చెక్కిలాల లక్ష్మణరావు, భద్రారెడ్డి, లగడపాటి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు తిరుమలశెట్టి నాగదాసు, తన్నీరు కృష్ణవేణి, గోదా చెన్నారావు, ధర్మసోత్ విజయలక్ష్మి, లచ్చు, ఎంపిటిసిలు పోతురాజు కృష్ణారావు, కిరణ్ రెడ్డి, రావూరి రత్నకుమారి, బెల్లంకొండ హైమావతీ చలపతిరావు, బీఆర్ఎస్ నాయకులు ధర్మసోత్ నాగేశ్వరరావు, వాంకుడోత్ మురళి, వాంకుడోత్ సూర్య, తేళ్ళూరి నాగేశ్వరరావు, తాళ్ళూరి శేఖర్‌రావు, కొత్తమళ్ళ అప్పారావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు ఇస్తలే .... అన్ని అబద్దాలే

## కొండూరుతో రైతులు రోడ్డుపై బైఠాయింపు



సత్తుపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24గంటలు కరెంటు ఇస్తున్నామని బూటకపు మాటలతో రైతులను మోసం చేస్తున్నారని, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ 7వ రోజు కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాద యాత్రలో భాగంగా వేంసూరు మండలం, కందుకూరులో పాలకపు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వినర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కొండూరు సుధాకర్ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాద యాత్ర 7వ



రోజులో భాగంగా వేంసూరు మండలం, వెంకటాపురం నుండి కందుకూరు, దిద్దుపూడి గ్రామాల మీదుగా సత్తుపల్లి మండలం, తుంబూరు గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా కందుకూరు గ్రామానికి చేరుకున్న సుధాకర్ పాద యాత్రను రైతులు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యుత్ కోతలతో నానా అవస్థలు పడుతున్నామని, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కందుకూరు గ్రామస్థులు బండి గురునాథ రెడ్డి మరి కొందరు రైతులతో కొండూరు సుధాకర్ కందుకూరు గ్రామంలో విద్యుత్‌ను నిరంతరం కొనసాగించాలని రోడ్డు పై బైఠాయిచి నిరసన తెలిపారు. వేంసూరు మండలంలో రైతులు కరెంటు కోతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, బీఆర్ఎస్ పాలకులు 24 గంటల కరెంటు ఇస్తున్నామని అబద్ధం చెబుతున్నారే తప్ప ఇక్కడ కరెంటు కోతతో నానాఅవస్థలు పడుతున్నారని, ప్రజల వవసరాలు తీర్చాలని కొండూరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పై గ్రామాలలో నిర్వహించిన పాద యాత్రలో పలు గ్రామాలలోని ప్రజలతో ఆయన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, సత్తుపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సోనియమ్మకు కానుకగా ఇవ్వాలని సుధాకర్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని ఆయన అన్నారు. తాను సత్తుపల్లిలో పుట్టి పె రిగానని, తనకు ఎన్నికలలో ఒక అవకాశం ఇవ్వాలని, మీ సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రముఖులు, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,, సంభాని చంద్రశేఖర్‌లు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసిబి మువ్వా విజయ్‌బాబుల సహాయ, సహకారలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పాదయాత్రలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్ పద్మావతి జ్యోతి, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, జీవన్ బాబు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి రవీంధర్‌రెడ్డి, వై. కిషోర్, గురునాథరెడ్డి, కాంగ్రెస్ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.




## సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల ఏర్పాటు




కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోగల తెలంగాణ సరిహద్దులైన గంగారం సమీపంలోని మేడిశెట్టివారిపాలెం, వేంసూరు మండలం, వెంకటాపురం, పెనుబల్లి మండలం ముత్తగూడెం, కల్లూరు మండల పరిధిలోని దారుకా బంజర్ వద్ద త్వరలో ఏర్పాటు చేస్తామని ఆర్డీఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. అనుమానాస్పదంగా ఉంటే నగదుకు ఆధారం లేకపోతే సీజ్ చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. వారి వెంట ఫ్లయింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. ఎన్నికల ఫిర్యాదుపై టోల్ ఫ్రీ నెంబర్ 1950కు ఫోన్ చేయాలని, విజిల్ మొబైల్ యాప్‌లో కూడా ఫిర్యాదు చేసుకోవచ్చని ఓటర్లను కోరారు.

## షుగర్ ఫ్యాక్టరీ చెక్‌పోస్టు వద్ద రూ. 1.60 లక్షలు సీజ్




కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలో తనిఖీలు చేస్తున్న సమయంలో పంచదార పరిశ్రమ చెక్ పోస్ట్ వద్ద ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ వస్తున్న సమయంలో సరైన ఆధారాలు లేని రూ. 1.60 లక్షలు లభించటంతో నగదును సీజ్ చేసి జిల్లా ఎన్నికల అధికారికి బుధవారం పంపించినట్లు ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, ఎస్ఐ రఘులు తెలిపారు.

## సాగర్ నీటితో పంటలను రక్షించాలి



కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

సాగర్ నీటితో పంటలను రక్షించాలని కోరుతూ బుధవారం కల్లూరు మండల పరిధిలోని రైతులు ఎన్ఎస్‌పి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఎస్ఈను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఎన్ఎస్‌పి అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్ల వద్ద తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలి...

కామేపల్లి, :కామేపల్లి మండల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం పలు సలహాలు సూచనలు చేశారు. వాతావరణంలో మార్పులు, వర్షాలు పడని కారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవ్వడంతో వ్యవసాయ రంగ విద్యుత్ వినియోగం ఎక్కువ అవడంతో విద్యుత్ మోటార్లపై ,ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తమ వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసిటర్లు తప్పకుండా బిగించుకొని వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌పార్మర్లు కాలిపోకుండా విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, ఎం.శ్రీనివాస్, బి.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆర్‌జెడి

- కొత్త లింగాలలో అంగన్వాడీ కేంద్రం తనిఖీ- సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన ఆర్‌జెడి బి.ఝాన్సీలక్ష్మీబాయి



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని భద్రాద్రికొత్తగూడెం రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.ఝాన్సీ లక్ష్మీబాయి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తలింగాల 1 అంగన్వాడీ కేంద్రంను సందర్శించి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్స్ ని, ప్రీస్కూల్ కార్యక్రమాలను పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్‌వైజర్‌లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున అంగన్వాడీ సెంటర్లలో రాజకీయ నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఫీడింగ్ బాగ్స్ మీద ఉన్న ఫోటోలు కనబడకుండా చేయాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, రాజకీయ పార్టీల మీటింగ్‌లో, ర్యాలీలలో పాల్గొనకూడదని అన్నారు. గ్రోత్ మానిటరింగ్ త్వరగా పూర్తి చేసి పోషణ్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో గుర్తించాలన్నారు. ఈ నెల నుండి అంగన్వాడీ కేంద్రాలకు సన్న బియ్యం వస్తాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలన్నీ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించాలని, ప్రీస్కూల్ కార్యక్రమాలు టైం టెబుల్ ప్రకారం, సిలబస్ ప్రకారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో నారపరాజు దయామణి, సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ, ఎం.పార్వతి,

కారేపల్లి, ఏన్కూర్ మండలాలకు చెందిన సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు బేబీ, మంగమ్మ, లక్ష్మీ, ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలి





**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్, ఎంపివో జివిఎస్‌లు బుధవారం ఎన్నికల నిబంధనలు అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, రాజకీయ పార్టీలు అనుమతి పొందిన తర్వాతనే సభలు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చును లెక్కించేందుకు కూడా టీములను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండవద్దని, రూ.50వేలు కంటే ఎక్కువ డబ్బులు ఎవ్వరు కూడా తీసుకుని వెళ్ళకూడదని అన్నారు. ఏదైనా అత్యవసరమైతే సంబంధిత ధృవపత్రాలు కలిగి ఉండాలని, లేని యెడల అట్టి డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల పీఆర్టీయు గౌరవాధ్యక్షులుగా శ్రీజైబా




**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పీఆర్టీయు గౌరవాధ్యక్షులుగా ముచర్చర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జైబా ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మండల పీఆర్టీయు అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఆగిపోయిన సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీలను ప్రమోషన్‌లను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.రాములు, శ్రీనివాస్, వెంకటరెడ్డి, రఘుకుమార్, మురళీధర్‌రెడ్డి, టి.వెంకన్న, ఎస్. వెంకటేశ్వర్లు, కెవి రమణ, ఇందిరా, గంగ, జయ తదితరులు పాల్గొన్నారు.

## జనంతో కిక్కిరిసిపోయిన పండితాపురం సంత



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం సంత బుధవారం జనంతో కిక్కిరిసిపోయింది. దసరా పండుగ దగ్గర పడుతూ ఉండటంతో పండుగకు అమ్మవార్లకు మొక్కలు తీర్చుకునేందుకు ఇప్పటి నుండే మేకపోతులను, గొర్రెపోటేలను కొనుగోలు చేసుకుంటున్నామని పలువురు అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ముందస్తుగానే కొనుగోలును చేపడుతున్నారు. పండుగ సమయానికి వాటి ధరలు మరింతగా పెరుగుతాయని భావించి ముందుగానే జీవాల కొనుగోలును చేపట్టారు.

## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ సుధాకర్



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి నూతన తహశీల్దార్‌గా నియమితులైన సిహెచ్ సుధాకర్ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇన్‌చార్జీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న కారేపల్లి డీటీ కె.లక్ష్మీ నుండి బాధ్యతలను ఆయన స్వీకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి పదోన్నతిపై సుధాకర్ ఇక్కడికి రావడం జరిగింది. కాగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో వేడుకలను నిర్వహించారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని ఎయిడ్ స్వచ్ఛంద సేవ సంస్థ కైలాస్ సత్యర్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలను పనిలో పెట్టకోవడం, బాల్య వివాహలు చేయడం చట్ట రిత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజ్ జర్పుల రవీందర్, అంగన్వాడీ సూపర్‌వైజర్, సీహెచ్ స్వామి, టి.జ్యోతి, డి.పార్వతి, ఎం.రజిత, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు. బాల్యవివాహాల నియంత్రణపై ప్రతిజ్ఞ నిర్వహించారు.




## ఉపాధి పథకానికి 200 పని దినాలు కల్పించాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేసి పేదలకు అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకం నిధులను ప్రక్కదారి పట్టి ంచడంతో వ్యవసాయ కుటుంబాలు పని దినాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.264 వేల కోట్లు నిధులు కేటాయించాలని, ఉపాధి హామీ కూలికి రోజుకు రూ.600 ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రంను మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావుకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి నరసింహరావు, పెదపాక నారాయణ, ఎం.లక్ష్మీ, బేబీరాణి, రమాదేవి, స్వామి, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విషజ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు తీవ్ర విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని రఘునాథపాలెం, కాకరవాయి, పిండిప్రోలు, ఎర్రగడ్డ, సుబ్లేడు, తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలు గ్రామాల్లో విష జ్వరాలతో ప్రభుత్వ ఆస్పత్రికి కనీస ఔషదాలు ఇవ్వకుండా ప్రజలకు అందుబాటులో వైద్యులు లేకపోవడంతో రోగులు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్ళి రూ. లక్షలు ఖర్చు చేసి వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో జల్లిపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా ఎల్లమ్మ మృతి చెందింది. రఘునాథపాలెంలో ఇదే జ్వరాలతో ఇద్దరు, ముగ్గురు మృతి చెందారని తెలుస్తుంది. ఎర్రగడ్డ గ్రామానికి చెందిన భక్తుల కిరణ్ డెంగ్యూ లక్షణాలతో మృతి చెందటం విషాదకరం. ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా చర్యలు తీసుకోవాలని, వెంటనే జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని, లేని యెడల జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలు బీఎస్పీకి పట్టం కట్టాలి

**- ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని అరికట్టాలి**
**- బీసీలకు 60-70 సీట్లు కేటాయిస్తాం**
**- వనమా, రాఘవ, పొంగులేటిలపై ఆర్ఎస్పీ ఫైర్**
**- పార్టీలు మారే నాయకులను నమ్మవద్దు**
**- రూ.170 కోట్లతో కేసీఆర్ బంగళా...**
**- 300 ఎకరాల్లో ఫాంహౌస్ పొలాలకు నీటి సౌకర్యం ప్రభుత్వ ధనం**
**- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**కొత్తగూడెం, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి వనయవహరించే పోలీస్, రెవెన్యూ అధికారులపై త్వరలోనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల శంఖారావ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టడంలో పోలీసులు విఫలమైతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పోలీసు ఇంటిలిజెన్స్ అధికారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తొత్తులుగా మారారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీపై ఎన్నికల సంఘం పకడ్బందీగా చర్యలు తీసుకొని అరికట్టాలని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలకు ఓట్లు వేయించుకొని గద్దెనెక్కుతున్నారు కానీ, బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించడంలో వివక్ష చూపుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు 60-70 అసెంబ్లీ సీట్లు తమ పార్టీ కేటాయిస్తుందని అన్నారు. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇసుక అక్రమ ర్యాంపులు, భూదందాలపై విచార జరపాలని డిమాండ్ చేశారు. అధికార అహంతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవ రౌడీయిజం, గూండాయిజం బెదిరింపులతో ఓ కుటుంబంలో నలుగురు ఆత్మహత్యకు కారకులయ్యారని, వలస వాదులకు కోట్ల రూపాయల డబ్బు ఉన్న అవినీతి పరులకు వచ్చే ఎన్నికల్లో బుదినద చెప్పి చదువుకున్న యువకుడు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే బీఎస్పీ అభ్యర్థి కామేష్‌ను గెలిపించాలని కోరారు. పొంగులేటి, పువ్వాడ అజయ్‌లపై ఆయన ఫైర్ అయ్యారు. భద్రాచలం అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.వంద కోట్ల నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. భద్రాచలం రామయ్యను కన్నెత్తి చూడని తండ్రి కొడుకులు కేసీఆర్, కేటీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కిన్నెరసాని తాగునీటి పథకం పైప్‌లైన్ల లీకేజీల మురమ్మతులకు కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేశారన్నారు. కొత్తగూడెంలో విమానాశ్రయం, మైనింగ్ యూనివరి ససటీ ఏర్పాటు చేస్తానన్న సీఎం కేసీఆర్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సీతారామా ఎత్తిపుఓతల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సీఎంకు చిత్తశుద్ధి లేదన్నారు. బొగ్గు రవాణా ద్వారా వందల కోట్ల ఆదాయం వస్తున్నా కొత్త రైళ్లు ఏర్పాటు చేయకపోగా ఉన్న రైలు మార్గాలను తొలగిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు మౌనం వహించి కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షలాది మంది రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ధరణి పోర్టల్‌లను రద్దు చేసానతమని, కాంట్రాక్టు ఉదోనయగులందరినీ పర్మినెంట్ చేస్తామన్నారు. బెల్టు షాపులను పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తగూడెంలో పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పాత డిపో నుంచి మొదలైన ర్యాలీ సూపర్‌బజార్, ఆర్టీసీ కొత్త బస్టాండ్ మీదుగా కొతనతగూడెం క్లబ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో వేలాది మంది పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు.



బీఎస్పీ ఎన్నికల శంఖారావ సభ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో బీఎస్పీ శ్రేణుల ర్యాలీలో పాల్గొన్న యెర్రా కామేష్ మాట్లాడుతూ... అగ్రవర్ణ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా భారీ ర్యాలీ నిర్వహించామని, 3వ అతిపెద్ద జాతీయ పార్టీ బీఎస్పీ అని అన్నారు. జనరల్ స్థానంలో పుఓటీ చేసేందుకు టికెట్ ఇచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. 2018లో వనమా వెంకటేశ్వరరావు గెలిచి పార్టీ మారి ప్రజలను మోసం చేశాడని, ఆయన కుమారుడు రాఘవ షాడో ఎమ్మెల్యేగా అవినీతి అక్రమాలు, భూదందాలు అరాచకాలు, 10 సార్లు ఎన్నికలు జరిగినా 3 సామాజిక వర్గాల పెత్తం జరుగుతోందని అన్నారు. నియోజకవర్గంలో కొత్త నాయకత్వం రావాలని, కొత్తగూడెంలో బీఎస్పీ గెలుపు తధ్యమని, కొత్తగూడెంలో సమస్యలు పరిష్కారం కాలేదని, బైపాస్ రోడ్డు నిర్మాణం, కొత్త పరిశ్రమలు రాలేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రాలేదని, కొత్తగూడెం సింగరేణి నిధులు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకు పోతున్నాయని అన్నారు. 15వ తేదీన పులి బయటకు వస్తారని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదం అన్నారు. రూ.170 కోట్లతో సీఎం కేసీఆర్ బంగళా నిర్మాణం ఏర్పాటు చేసుకున్నాడని, 300 ఎకరాల ఫాం హౌస్ పొలాలకు నీటి కోసం రాత్రికి రాత్రే ప్రభుత్వ డబ్బులలతో రూ.2 వేల కోట్ల రూపాయంలో కొండ పోచమ్మ సాగర్ చెరువు ఏర్పాటు చేసుకున్నాడన్నారు. రాష్ట్రంలో ఉండటానికి ఇల్లులేని ప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా ప్రజాధనంతో తన ఇంటి నిర్మాణం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దొంగలు, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓటుకు డబ్బులు ఇస్తామని అన్నారు. వందకు 99 శాతం ఉన్న పేదల వద్ద ఎటువంటి సంపద లేదని, నూటికి ఒక్క శాతం ఉన్న వీళ్ల వద్ద 90 శాతం సంపద ఉందని, తెలంగాణ కోసం త్యాగం చేసింది బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ అభ్యర్థి యెర్రా కామేష్, జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్, బండి రమణి, హరిబాబు, సాయి, మణిసాయి, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.

# పోలింగ్ పర్సనల్స్ డేటా ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 11 - ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ పర్సనల్స్ డేటా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎన్నికల విభాగం పర్యవేక్షకులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో ఎన్ఐసీ విభాగంలో జరుగుతున్న పోలింగ్ పర్సనల్ డేటాని ఎంట్రీ ప్రక్రియ చేయడం జరుగుతుందని చెప్పారు. బుధవారం వరకు సుమారు 2118 మంది పోలింగ్ సిబ్బంది డేటా ఎంట్రీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాలకు రిజర్వు సిబ్బందితో కలిపి దాదాపు 5300 మంది సిబ్బంది వరకు అవసరమవుతుందని అన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియపై నివేదికలు అందజేయాలని సంబంధిత అధి కారులను కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది డేటా ఎంట్రీ ప్రక్రియను బుధవారం ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా



ప్రసాద్, డీటీ రంగాప్రసాద్, ఎన్ఐసీ డీఐవో సుశీల్ కుమార్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణలు పరిశీలించారు.

# ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50వేలకే అనుమతి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 9న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 5వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50వేలు వరకే నగదు తీసుకెళ్ళేందు అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్ళవద్దని ఆయన అన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి జిల్లా ట్రెజరీ అదికారుల వద్ద జమ చేస్తారని ఆయన తెలిపారు. సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్ళిళ్ళు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ఆధారాలుగా, నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఎటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయం నగదు అయితే సంబందిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం, సేవల నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి నూతన కలెక్టర్ మొదటి అంతస్దులోని జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిని ఏ విజయకుమారిన్ కాంట్రాక్ట్ నెం. 9492104983 సంప్రదదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ బుధవారం పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అయిన పీఓ, మణుగూరు డిఎస్పి రాఘువేంద్రరావు, పోలీసు సిఐలు, ఎస్ఐలు, తహసిల్దార్‌లతో పీఓ తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో 241 పోలింగ్ కేంద్రాలు, 144 లోకేషన్‌లను తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని పీఓ ఆదేశించారు. పినపాక నియోజవకర్గంలో 25 రూట్లు ఉఆన్నయని, వాటని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్ఎస్‌టి/ఎస్ఎస్‌టి టీముల వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మీటింగ్ పర్మిషన్ కొరకు మొదటగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగరాజు, రామ్ నాయక్, డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.